RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 240 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 03, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## కొత్తగా 173 కోవిడ్ కేసులు

### దేశంలో 2,670 యాక్టివ్ కేసులు



న్యూఢిల్లీ,జనవరి2(ప్రజామంటలు): దేశంలో కోవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. మాస్కులు ధరించి మాయదారి మహమ్మారిని అంతం చేయాలని సూచిస్తున్నారు. గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా

మిగతా... 2లో





### దేశంలో సమున్నత లక్ష్యమే

# బిఆర్ఎస్ ఆకాంక్ష

- దేశం సమగ్రాభివృద్ధి దిశగా సాగేలా చూడాలి
- వనరులు ఉన్నా ఉపయోగించుకోలేని దైన్యం
- మేకిన్ ఇండియా పేరుతో ప్రజలను వంచిస్తున్నాం
- నేటికీ దిగుమతుల మీద ఆధారపడుతున్నాం
- దేశానికి మార్గనిర్దేశనం చేసే అడుగు వేశాం
- ఎపికి చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం కెసిఆర్

హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు): దేశాన్ని ఓ లక్ష్యంవైపు తీసుకుని వెళ్లడమే బిఆర్ఎస్ లక్ష్యమని తెలంగాణ సిఎం, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కెసిఆర్ ప్రకటించారు. ఆషామాషీగా జాతీయ పార్టీని ప్రాంభించలేదన్నారు. దేశానికి ఓ నిర్దుష్టం లక్ష్యం ఉండాలని, అందుకు ముందుకు సాగాల్సి ఉందన్నారు.



బీఆర్ఎస్ అంటే తమషా కోసమో, చక్కిలిగింతల కోసమో, దేశంలో ఒక మూల కోసమో, ఒక రాష్ట్రం కోసమో కాదు. బీఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా అని ప్రకటించారు. కచ్చితంగా లక్ష కి.మీ. ప్రయాణమైన తొలి అడుగుతోనే ప్రారంభమవుతుంది. లక్ష్య శుద్ధి, సంకల్ప శుద్ధి ఉంటే.. సాధించలేనిదంటూ ఏమీ ఉండదని ప్రకటించారు. ప్రపంచంలో మానవజీవితంలో అనేక పర్యాయాలు ఆ విషయాలు రుజువయ్యాయి అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఏపీకి చెందిన మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. అందరికి స్వాగతం చెప్పడంతో పాటు చాలా పెద్ద బాధ్యత పెట్టబోతున్నాను. దేశంలో ఒక మార్పు కోసం బీఆర్ఎస్ పార్టీ పుట్టిందని కేసీఆర్ ప్రకటించారు. దేశంలో గుణాత్మక మార్పు రావాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ ఒక మహోన్నత యజ్ఞం మొదలు పెట్టిందని తెలిపారు. ఎందుకు బీఆర్ఎస్ అనేదానిపై త్వరలో ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు.

మిగతా... 2లో



### ఆలయాల్లో వైకుంఠ

## ఏకాదశి శోభ

- తెలంగాణలో కిటకిటలాడిన ఆలయాలు
- పలు ఆలయాల్లో ఉత్తరద్వార దర్శనాలు
- భారీగా తరలిచ్చి స్వామిని దర్శించుకున్న భక్తులు

యాదాద్రి భువనగిరి,జనవరి2(ప్రజామంటలు):: ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెలంగాణ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉత్తరద్వారదర్శనం కోసం భక్తులు ఆలయ దర్శనాలకు వచ్చారు. ఉత్తర ద్వారం ద్వారా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుంటున్నారు. యాదాద్రిలో మొదటిసారి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు ఉత్తర

మిగతా... 2లో

## వైభవోపేతంగా ముక్కోటి వేడుకలు



జగిత్యాల జనవరి 2 (ప్రజా మంటలు): జిల్లావ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. ఆలయాలను సంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు ఉదయం నుండే ఆలయాలకు చేరుకొని మూలమూర్తులను, ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు. మహిళలు

మిగతా... 2లో

### తన పార్లమెంట్ నియోజకవర్గంలో

# తిరగొద్దా..!

- కాంగ్రెస్ ధర్నాను భగ్నం చేసిన పోలీసులు
- ఎక్కడిక్కడే నేతలను అడ్డుకోవడంతో ఉద్రిక్తత
- రేవంత్‌రెడ్డితో సహా పలువురు నేతల అరెస్ట్
- పోలీసుల తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ రేవంత్

హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు): సర్పంచ్‌లకు మద్దతుగగా తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన ఆందోళనలను పోలీసులు భగ్నం చేశారు. ధర్నాలు చేయకుండా నేతలను అడ్డుకున్నారు. హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో నేతలను అదుపులోకి తీసుకున్నారు. దీంతో కొతం ఉద్రిక్తత ఏర్పడింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. రేవంత్ హౌజ్ అరెస్టు అనంతరం.. పోలీసులు ఆయనను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టుకు ముందు రేవంత్ రెడ్డి, పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తన ఇంటికి వచ్చి అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా తిరగొద్దా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా



చౌక్ కు వెళ్తున్నట్లు చెప్పానా అని పోలీసులను నిలదీశారు. నిరసన తెలపడానికి కూడా హక్కు లేదా అని అడిగారు. ఈ ప్రభుత్వంలో సామాన్యులకు స్వేచ్ఛగా తిరిగే హక్కు కూడా లేదన్నారు. తాను ఇంట్లో నుంచి బయటికి రావడానికి కూడా అనుమతి కావాలా అని రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు రేవంత్ రెడ్డి ఇంటికి వచ్చిన ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డిని పోలీసులు అరెస్టు

మిగతా... 2లో

## రాష్ట్రంలోని రోడ్లన్నీ శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ సిస్టంతో మ్యాపింగ్

### భవిష్యత్తు ప్రణాళికకు రోడ్స్ మ్యాపింగ్ గైడ్‌గా ఉపయోగం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

హైదారాబాద్ జనవరి 02 (ప్రజా మంటలు): రాష్ట్రంలోని రోడ్లన్నింటినీ శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ సిస్టంతో మ్యాపింగ్ చేయనున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (ట్రాక్) అదనపు డైరెక్టర్ జనరల్ జీ. శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సైంటిస్టులు, అధికారులు వినోద్ కుమార్‌తో

మిగతా... 2లో





### ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

## బస్తీ దవాఖానాల ఏర్పాటు

### బస్తీ దవాఖానను ప్రారంభించిన మంత్రి హరీష్

సిద్ధిపేట,జనవరి2(ప్రజామంటలు): సిద్ధిపేట జిల్లా కేంద్రంలో బస్తీ ప్రజల సుస్తీ నయం చేయడానికే బస్తీ దవాఖాన ఏర్పాటు చేసి అందుబాటులోకి తెచ్చామని మంత్రి హరీష్‌రావు అన్నారు. పట్టణంలోని 11వ వార్డు కాళ్లకుంట కాలనీలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను ఆయన ప్రారంభించారు. కాళ్లకుంట కాలనీ బస్తీ దవాఖానలో అన్ని రకాల సౌకర్యాలు, మందులు అందుబాటులో ఉన్నాయని హరీష్ చెప్పారు. ఈ బస్తీ దవాఖానను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో సిద్ధిపేటలో1000 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రానున్నదని హరీష్‌రావు చెప్పారు. రాబోయే రోజుల్లో గుండె, క్యాన్సర్, కిడ్నీలాంటి


మిగతా... 2లో

## తుగ్లక్ నిబంధనలు సవరించండి: బండి



హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు): తుగ్లక్ నిబంధనల పేరిట పోలీస్ అభ్యర్థుల జీవితాలతో సర్కార్ చెలగాటమాడుతోందని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ మండిపడ్డారు. ఇప్పటికే పలువురు చనిపోయినా చలనం లేదన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీఎస్ఎల్‌పీఆర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. బోర్డు నిర్వాకంతో లక్షల మంది అభ్యర్థులు అర్హత కోల్పోయారని, పరీక్షల్లోని లోపాలు సవరించాలని అభ్యర్థులు కోరుతున్నప్పటికీ.. ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. అమలు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ప్రజానాడి




### తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారులు శ్రీధర్ రెడ్డి మృతి పట్ల వినోద్ కుమార్, రాజేశాం గౌడ్‌ల సంతాపం

హైదారాబాద్ జనవరి 02 (ప్రజా మంటలు): తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం పూర్వ నాయకులు డాక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి మృతి చెందడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి రాజేశాం గౌడ్ లు సంతాపం వ్యక్తం చేశారు. తొలి, మలి దశల్లో తెలంగాణ ఉద్యమానికి శ్రీధర్ రెడ్డి చేసిన కృషిని వినోద్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాటి 1969 ఉద్యమంలో క్రియాశీల పాత్రను పోషించారని, తాను నమ్మిన విలువల



కోసం శ్రీధర్ రెడ్డి కట్టుబడి, రాజీపడకుండా పనిచేశారని వినోద్ కుమార్ అన్నారు. శ్రీధర్ రెడ్డి తనకు ఆప్తుడు అని, ఇటీవలే తనతో మాట్లాడారని వినోద్ కుమార్ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


### పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని

# సమర్థించిన సుప్రీం

### కేంద్రానికి అధికారం ఉందన్న సుప్రీం ధర్మాసనం

### నోట్లరద్దుపై దాఖలైన 58 పిటిషన్లు కొట్టివేత

న్యూఢిల్లీ,జనవరి2(ప్రజామంటలు): మోడీ ప్రభుత్వం 206 నవంబర్8న తీసుకున్నపెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది. డీమానిటైజేషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారం కేంద్రానికి ఉందని స్పష్టం




సమర్థించింది. నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జస్టిస్ ఎస్ ఏ నజీర్ చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ మధ్య సంప్రదింపుల తర్వాతే నోట్ల రద్దు నిర్ణయం తీసుకుందని

మిగతా... 2లో



తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మెన్‌గా డా.ఆంజనేయులు గౌడ్. గతంలో బీసీ కమీషన్ సభ్యులుగా పనిచేశారు.



### సిట్‌కు మరోమారు

# చుక్కెదురు

### సిట్ మెమోను కొట్టి వేసిన హైకోర్టు

హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు): తెలంగాణ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే నిందితులుగా

మిగతా... 2లో


# రాష్ట్రంలోని రోడ్లన్నీ శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ సిస్టంతో మ్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)
సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ ట్రాక్ ఏ.డీ.జీ., అధికారులు, సైంటిస్టులతో వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పంచాయతీ రాజ్, రోడ్లు - భవనాలు, స్టేట్ హైవేస్, నేషనల్ హైవేస్ వంటి నాలుగు రకాల రోడ్లు ఉన్నాయని.. ఈ రోడ్ల పొడవు, వెడల్పు స్థితిగతులను, రోడ్డు మార్గమధ్యలో కల్వర్టులు, బ్రిడ్జిల అవశ్యకతను శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ సిస్టం ద్వారా మ్యాపింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో డబుల్ రోడ్లు నాలుగు లైన్ల రోడ్లు ఉన్నాయని ప్రతి గ్రామానికి రోడ్డు కనెక్టివిటీ సౌకర్యం ఉందని, భవిష్యత్తులో షార్ట్ కట్ రోడ్స్ కనెక్టివిటీ సిస్టం కోసం శాటిలైట్ మ్యాపింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వినోద్ కుమార్ తెలిపారు. సిస్టం రోడ్ మ్యాపింగ్ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికకు గైడ్‌గా ఉపయోగపడుతుందని వినోద్ కుమార్ అన్నారు. నిర్ణీత గడువులోగా రోడ్ల శాటిలైట్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని వినోద్ కుమార్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో ట్రాక్ సంస్థ ఏ.డీ.జీ. శ్రీనివాస్ రెడ్డితోపాటు అధికారులు రాజేశ్ నరసింహాచారి, మోహన్ రెడ్డి, బాలకృష్ణ, గౌతమ్, ప్రకాష్, భాస్కర్ రెడ్డి, అశ్విన్, కమలాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పని మొదలు పెడితే ముందుగా రాళ్లు పడతాయి

- మనలను విమర్శించే వారిగురించి పట్టించుకోవద్దు
- ముందుకు సాగడం అలవాటు చేసుకుంటేనే విజయం
- బిఆర్ఎస్ లక్ష్యాలను వివరించిన సిఎం కెసిఆర్



హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు): భారత రాష్ట్ర సమితి ఒక భావన, ప్రాంతానికో, వ్యక్తికో కాదు. ఇది ఒక యజ్ఞం. కష్టాలు, నష్టాలు రావొచ్చు. ఏ గొప్ప పని ప్రారంభించినా అవహేళనలు ఎదురవుతాయి. మనం ప్రారంభించిన నాలుగు రోజుల తర్వాత కొంచెం హేళన చేయడం ప్రారంభిస్తారు. ఆ తర్వాత మన మీద దాడి చేస్తారు. చివరకు మనకు విజయం చేకూరుతుంది. మనకు భవిష్యత్‌లో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. విడమరిచి చెప్పే లెక్చరర్లు ఉంటారు. ఎందుకు బీఆర్‌ఎస్ అని చెప్తారు అని కేసీఆర్ తెలిపారు. ఏపీకి చెందిన మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. రోజు మన దేశం లక్ష్యం ఏమిటి? మనం ఆలోచిస్తున్నామా ఆ వైపుగా, ఇంత పెద్ద సువిశాల దేశానికి సామూహిక లక్ష్యం ఉండాలి కదా అన్నారు. లక్ష్యాన్ని సాధించే దిశగా పురోగతి ఉండాలి. ప్రగతి కోసం ఒక లక్ష్యాన్ని నిర్దేశించి, ప్రజల ముందు పెట్టి, వారి నుంచి స్వీకరించి ముందడుగు వేయాలి. మన దేశ లక్ష్యం ఎన్నికల్లో గెలవడమే అయింది. లక్షల అబద్ధాలు, కోట్ల డబ్బులు గుమ్మరించొచ్చు. మత కల్లోలాలు రేపొచ్చు. ఏదైనా చేసి.. ఎన్నికలు గెలవడమే లక్ష్యం అయిపోయింది. ఇదేనా మనకు కావాల్సింది. రాజకీయాల్లో ఉండాల్సిన లక్షణం ఇదేనా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ దేశంలో ఎవరు సంతోషంగా ఉన్నారు. 13 నెలలు రైతులు ధర్నాలు చేసి చనిపోయారు. కనీసం సానుభూతి తెలపలేదు. కుటుంబాలను ఓదార్చే పని చేయలేదు. దళిత, గిరిజన సమాజం, నిరుపేదలు రోదిస్తున్నారు. ఎందుకీ వేదన. చాలా మందిలో ఒక రకమైన అసంతృప్తి. ఎస్సీల్లో కలపాలని రజకులు అంటున్నారు. ఉస్మానియా? ఎస్సీల్లో కలిపిస్తే మరి వారు ఎక్కడికి వెళ్లాలి. ఎందుకు ఈ పరంపర. రెండు ఉద్యోగాలు వస్తాయంటే బాధ, దాన్నుంచి వస్తున్నటువంటి ఆక్రందనలు అవి. ప్రజలను తప్పుబట్టే హక్కు మనకు లేదు అని కేసీఆర్ తెలిపారు.

## దేశంలో సమున్నత లక్ష్యమే
# బిఆర్ఎస్ ఆకాంక్ష

(మొదటి పేజీ తరువాయి)
దేశానికి ఒక సామూహిక లక్ష్యం ఉండాలని, దాని కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కానీ మన దేశంలో ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా మారిందని, కులమతాల మధ్య కుంపట్లు పెట్టి గెలవడమే లక్ష్యం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీఆర్ఎస్ శాఖ అధ్యక్షుడిగా శ్రీ తోట చంద్రశేఖర్‌ని నియమించిన పార్టీ అధినేత, సీఎం శ్రీ కేసీఆర్

అయిందని తప్పుబట్టారు. ఇది అవసరమా? దేశంలో ఏ వర్గమైనా సంతోషంగా ఉందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒకప్పుడు స్వాతంత్ర్యానికి పూర్వం రాజకీయాలంటే త్యాగం. జీవితాలను ఆస్తులను, కుటుంబాలను, అవసరమైతే ప్రాణాలను త్యాగం చేసేటటువంటి రాజకీయాలు ఉండేవి. ఆ తర్వాత స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో నాటి ప్రధాని నెహ్రూ ఆధ్వర్యంలో, అంబేద్కర్ మార్గదర్శనంలో రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుని కార్యలకాపాలు మొదలుపెట్టాం. చక్కటి ప్రయాణాన్ని మొదలుపెట్టాం అని కేసీఆర్ గుర్తు చేశారు. వార్షిక ప్రణాళికలు, పంచవర్ష ప్రణాళికలు, ఒక విజన్, డైరెక్షన్ ఏ పద్ధతిలో ఈ దేశం ముందుకు పోవాలని చాలా ప్రయత్నాలు జరిగాయి. కొన్ని బాటలు వేయబడ్డాయి. సాగుతూ వచ్చాం. ఆ తర్వాత రాజకీయాలు, ప్రజాజీవితంలో అనేక మార్పులు సంభవించాయి. గత 50 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు అవగాహన కలిగినటువంటి భారతదేశం ఏ దశకు చేరుకోవాల్నో చేరుకోలేదు. ప్రజల కోరికలు, స్వాతంత్ర్య ఫలాలు సిద్ధించలేదు. మన కంటే అమెరికా, చైనా ముందున్నవి. అమెరికా భూభాగంలో 29 శాతం మాత్రమే వ్యవసాయ భూములు ఉన్నాయి. 16 శాతం మాత్రమే సాగు యోగ్యమైన భూమి చైనాలో ఉంది. కానీ మన దేశంలో 50 శాతం భూమి సాగుకు అనుకూలంగా ఉంది. 83 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో రమారమి 40 కోట్ల ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉందని కేసీఆర్ తెలిపారు. ఇండియా బెస్ట్ ఫుడ్ చైన్ కలిగి ఉండే కంట్రీగా ఉండాలన్నరు. వ్యవసాయం బాగా, అద్భుతంగా జరగాలంటే.. సూర్యకాంతి ఉండాలి. అప్పుడే పంటలు పండుతాయి. సూర్యకాంతి కూడా అపారంగా ఉంది. మన వద్ద మూడు రకాల పర్యావరణ మండలాలు ఉంటాయి. సముద్ర తీరప్రాంతాల్లో ఉండే వాతావరణం పలు రాష్ట్రాల్లో ఉంది. మధ్యప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలు, అతిశీతలంగా ఉండే హిమాలయాలు కూడా ఉన్నాయి. అగ్రో లకైమాటిక్ కండిషన్‌లో యాపిల్, మామిడి పండుతాయి. మన దేశంలో ప్రతి ఏడాది ఒక లక్షా 40 వేల టీఎంసీల వర్షం కురుస్తోంది. ఇది కేంద్రం చెబుతున్న లెక్క. 70 వేల టీఎంసీల నీరు పుష్కలంగా ఉంది. భూమి, సోలార్, పర్యావరణ మండలాలు ఉన్నాయి. పని చేసేటటువంటి మనషులు ఉన్నారు. తగిన పద్ధతిలో ముందుకు వెళ్తే.. ప్రపంచంలోనే ఇండియా బెస్ట్ ఫుడ్ చైన్‌కలిగి ఉండే కంట్రీగా ఉండాలి. మన రైతు లోకమంతా బ్రహ్మాండంగా ఉండాలి. కానీ 13 నెలల పాటు రైతులు ధర్నాలు చేసి, ప్రాణాలు కోల్పోయారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయాల విలువైన పామా యిల్, కందిపప్పును దిగుమతి చేసుకుంటున్నాం. ఎందుకు ఈ దేశం వంచించబడుతున్నది. ఈ దుస్థితి కొనసాగాల్నా. లేదు నివారించబడాల్నా.. ప్రజా జీవితంలో ఉండే ప్రతి వ్యక్తి ఆలోచించాలి. బీఆర్ఎస్ అంటే తమషా కోసమో, చెక్కిలిగింతల కోసమో, దేశంలో ఒక మూల కోసమో, ఒక రాష్ట్రం కోసమే కాదు. బీఆర్ఎస్ ఈజ్ ఫర్ ఇండియా. కచ్చితంగా లక్ష కి.మీ. ప్రయణమైన తొలి అడుగుతోనే ప్రారంభమవుతుంది. లక్ష్య శుద్ధి, సంకల్ప శుద్ధి ఉంటే.. సాధించలేనిదంటూ ఏది ఉండదు. ప్రపంచంలో మానవజీవితంలో అనేక పర్యాయాలు ఆ విషయాలు రుజువయ్యాయి అని కేసీఆర్ గుర్తు చేశారు. మన దేశంలో స్థాపిత విద్యుత్ శక్తి 4 లక్షల మెగావాట్లు. కానీ దేశం ఏనాడూ కూడా రెండు లక్షల 10 వేల మెగావాట్లకు మించి వాడలేదు. నీళ్లుంటాయి కానీ పొలాలకు రావు. కరెంట్ ఉంటది కానీ ప్రజలకు రాదు. వనరులు, వసతులు ఉండి ఈ దేశం ప్రజలు శిక్షించబడాలి. వంచించబడాలి. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగాల్నా? ఇందులో ఏదైనా మార్పు రావాల్నా? అది ప్రశ్న? మార్పుకోసమే ప్రబలమైన, గుణాత్మకమైనటు వంటి మార్పు కచ్చితంగా తీసుకొచ్చి, ప్రజల ఆలోచనా సరళి మార్చి యావత్ దేశంలో ఉండేటటువంటి ఆలోచనాపరులను ఏకం చేసి, ఒక మహోజ్వలమైన భారత నిర్మాణం కోసమే బీఆర్ఎస్ అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమమెల్యేలు, ఎంపిలు పాల్గొన్నారు.


# ప్రజల ఆరోగ్యమే లక్ష్యం-బస్తీ దవాఖానాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)
వ్యాధులకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. కరోనా తర్వాత ప్రతి మనిషికి 10 కిలోల బియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందని చెప్పారు. ఇక సంక్రాంతి పండుగ తరువాత ఇంటి అడుగుజాగలో ఇళ్లు కట్టుకునే వారికి 3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు. సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. అంతకుముందు కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మంత్రి హరీశ్ రావు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. స్వామివారికి స్వర్ణ కిరీటం సమర్పించారు. అనంతరం వెంకటేశ్వరునికి ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

స్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో శ్రీనివాసుడిని దర్శించుకోవడానికి బారులు తీరారు.

# తన పార్లమెంట్ నియోజకవర్గంలో తిరగొద్దా..!

(మొదటి పేజీ తరువాయి)
చేశారు. ఈ విషయంపైనా ఆయన పోలీసులు ఏకిపారేశారు. ఆమెను ఎక్కడ్నుంచైతే తీసుకెళ్లారో అక్కడికి తీసుకురండి అని డిమాండ్ చేశారు. సర్పంచులకు తెలియకుండా రూ.35వేల కోట్లు దారి మళ్లించారన్న ఆరోపణలపై కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. ఇటీవలే కేంద్రం నిధులను దారిమళ్లించారని పలువురు సర్పంచ్‌లు ఆందోళనకు దిగారు. ఈనేపథ్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డితదితరునలు అదుపులోకి తీసుకున్నారు. ధర్నాకు పోలీసుల అనుమతి లేదన్నారు. ఈ సందర్భంగా రేవంత్



మాట్లాడుతూ 8ఏళ్లు పూర్తయినా అమరవీరుల స్థూపం పూర్తి కాలేదని ఆరోపించారు. అసలు తనను ఏ బేసిస్ మీద అరెస్ట్ చేస్తున్నారో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన్ను పోలీసులు బలవంతంగా పోలీసుల జీపులోకి ఎక్కించుకొని అక్కడ్నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు పీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయితీలకు నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఇవాళ ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. దీంతో ముందస్తుగా పోలీసులు రేవంత్ రెడ్డిని గృహనిర్బంధం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కు చెందిన కీలక నాయకుల ఇంటి వద్ద కూడా పోలీసులు మోహరించారు. వారిని గృహ నిర్బంధం చేశారు. అంతేకాదు.. పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సర్పంచ్ ల ధర్నాకు అనుమతి ఇవ్వకపోవడం, ముందస్తు అరెస్టులకు నిరసనగా జిల్లా, మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తు నిరసనలు చేపట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ధర్నా చౌక్ వద్ద సర్పంచుల ధర్నాకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అనుమతి నిరాకరించినా ధర్నా చేస్తామని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని టీపీసీసీ ఇప్పటికే హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కిసాన్ సెల్ నేత కోదండరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్ డీసీసీ ప్రెసిడెంట్స్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్లిన ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. రంగారెడ్డి జిల్లా మైలర్ దేవ్ పల్లిలో ముందస్తుగా పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి సమయంలో ఇంట్లో నుంచి కాంగ్రెస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ధనంజయతో పాటు సీనియర్ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల తీరుపై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు.

# ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి శోభ

(మొదటి పేజీ తరువాయి)
ద్వార గుండా దర్శనానికి ఏర్పాట్లు చేయడంతో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 6 గంటల 48 నిమిషాలకు భక్తులకు ఉత్తర ద్వార గుండా లక్ష్మీనరసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వార దర్శనంలో మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తున్నారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రవి దంపతులు, జెడ్పీ చైర్మన్ వసంత పాల్గొన్నారు. ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. ఉదయం 2:30 నిమిషాలకు ఆలయ అర్చకులు లక్ష్మీ సమేత యోగ, ఉగ్రనరసింహ, వెంకటేశ్వర స్వామి స్వాముల మూల విరాట్‌లకు మహా క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకు మంగళ వాయిద్యాలతో, వేద మంత్రోచ్చారణలతో వైకుంఠ ద్వారాలు తెరిచారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దర్శించుకున్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఉత్తర ద్వారం ద్వార భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అంతకుముందు.. ఆలయ అర్చకులు,అధికారులు ఉత్సవ మూర్తులను ఆలయంలోనే పల్లకి సేవ, పెద్ద సేవలపై మూడు సార్లు ప్రదక్షిణలు చేయించి.. భక్తులకు దర్శనం కల్పించారు. స్వామి వార్లకి మహా హారతి అనంతరం కోడె మొక్కులు, ఆర్జిత సేవలు ప్రారంభించారు. ఉదయమే ఆలయ ప్రధాన అర్చకులు అప్పాల భీమశంకర్ శర్మ ఆధ్వర్యంలోని అర్చకులు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకదాశ రుద్రాభిషేకంతో పాటు శ్రీ లక్ష్మి గణపతికి, శ్రీ రాజరాజేశ్వర దేవి అమ్మ వార్లకు, శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో అలంకరించిన అంబారి వాహనంపై శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి అనంత పద్మనాభ స్వామి ఉత్సవమూర్తులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆ తర్వాత రాజ గోపురం ద్వారా ఉత్సవమూర్తులను బయటకు తీసుకువచ్చి భక్తులకు దర్శనం కల్పించారు. అయితే స్వామి వార్లకి మహా హారతి అనంతరం కోడె మొక్కులు, ఆర్జిత సేవలు అనుమతి ఇచ్చారు. చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అష్టలక్ష్మి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సిద్దిపేటలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార స్వామి వారిని మంత్రి హరీష్ రావును దర్శనం చేసుకుని.. స్వర్ణ కిరీటం సమర్పించారు. మంచిర్యాల పట్టణం విశ్వనాథ ఆలయం, మందమర్రి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం గుండా భక్తులు స్వామివార్లను దర్శనం చేసుకుంటున్నారు. ఇటు కరీంనగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు కొనసాగుతున్నాయి. ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివార్లను దర్శనం చేసుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్మశాల వేంకటేశ్వర ఆలయంలో భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని ఉత్తర ద్వారా గుండా దర్శనం చేసుకుంటున్నారు. ఇటు కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ సర్ సిల్క్ కాలనీలోని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయంలో భక్తుల పూజలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవరకోట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉత్తర ద్వార దర్శనానికి తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. తెల్లవారు జాము నుండే ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తోంది. గంగస్థాన్ ఉత్తర తిరుపతి క్షేత్రంలో స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. బోధన్ పట్టణం వెంకటేశ్వరకాలనీలో శ్రీ లక్ష్మి గోదావరి సమేత శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఉత్తర ద్వారా దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాళేశ్వరంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు కొనసాగుతున్నాయి. శ్రీ రామాలయంలో ఉత్తరద్వార దర్శనం గుండా స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారు.

గరుడ వాహనంపై శ్రీ సీతా రామ చంద్ర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. మహబూబ్ నగర్ కంచి కామకోటిపీఠం పాలమూరు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు కొనసాగుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా స్వామివారిని భక్తులు దర్శనం చేసుకుంటున్నారు.

# వైభవోపేతంగా ముక్కోటి వేడుకలు







(మొదటి పేజీ తరువాయి)
మంగళహారతులతో ఉత్తర ద్వారము శోభాయాత్రకు ఉత్సవమూర్తులకు స్వాగతం పలికారు. భాజ భజంత్రీలతో ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై వేంచేపు చేసి ఉత్తర ద్వారం గుండా ఆలయ అర్చక స్వాములు భక్తులకు స్వామివార్లను దర్శింపజేశారు. ఇదిలా ఉండగా జగిత్యాల బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం, ధరూర్ క్యాంపు కోదండ రామాలయం, శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయాలకు భక్తులు విశేష సంఖ్యలో సందర్శించి మూలమూర్తులను దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు అర్చక స్వాములు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో అర్చకులు రుద్రాంగి గోపాలకృష్ణ ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు.

## పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని
# సమర్థించిన సుప్రీం

(మొదటి పేజీ తరువాయి)
సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన 58 పిటిషన్లను ధర్మాసనం ఈ సందర్భంగా కొట్టి వేసింది. రాజ్యాంగ ధర్మాసనంలోని నలుగురు సభ్యులు పెద్దనోట్ల రద్దును సమర్థించారు. పెద్దనోట్ల రద్దు చేస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ చట్టబద్ధమైనదేనని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఈ నోటిఫికేషన్ విడుదల చేసే ముందు తగిన చర్యలు తీసుకున్నారని చెప్పింది. అలాగే రద్దు చేసిన నోట్ల బదిలీ కోసం ఇచ్చిన గడువు హేతుబద్ధం కాదని చెప్పలేమని పేర్కొంది. ఈ కేసును జస్టిస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ బీఆర్ గవై, జస్టిస్ ఏఎస్ బొపన్న, జస్టిస్ వి రామసుబ్రమణ్యం, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన బెంచ్ విచారించింది. కేంద్ర ప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేయడంపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సుప్రీం ఈ మేరకు తీర్పు వెలువరించింది. నవంబర్ 8, 2016 న మోదీ సర్కార్ రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసింది. దీనిని సవాల్ చేస్తూ సుప్రీంలో 58 పిటిషన్లు దాఖలు అయ్యాయి. దీనిపై నేడు జస్టిస్ ఎస్.ఏ నజీర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పును వెలువరించింది. పెద్ద నోట్ల రద్దు నోటిఫికేషన్ చెల్లుబాటు అవుతుందని తెలిపింది. నవంబర్ 8న ఇచ్చిన నోటిఫికేషన్ సరైనదేనని సుప్రీం వెల్లడించింది. సెంట్రల్ బోర్డు నిర్ణయం తీసుకున్న మీదటే ప్రభుత్వం డిమానిటైజేషన్ నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుందని.. కానీ ఇక్కడ రివర్స్‌లో ప్రభుత్వ నిర్ణయానంతరం సెంట్రల్ బోర్డుకు తెలపడం జరిగిందంటూ పిటిషనర్ల తరుపు న్యాయవాదులు పి. చిదంబరం, ప్రశాంత్ భూషణ్ వాదించారు. అయితే నోట్ల రద్దు వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నది సరికాదని కేంద్రం తరుపు న్యాయవాదులు వాదించారు. విస్తృత ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చూస్తే ఈ పక్రియ సరైనదేనని పేర్కొన్నారు. నల్లధనానికి అడ్డుకట్ట వేసేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందంటూ అటార్నీ జనరల్ వాదించారు.

# కొత్తగా 173 కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)
173 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ఇద్దరు కోవిడ్ బారిన పడి మృతి చెందినట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుతం దేశంలో 2,670 యాక్టివ్ కేసులు ఉన్నాయి. దేశంలో ఇప్పటి వరకు 4.46 కోట్ల మందికి కరోనా సోకింది. మరణాల సంఖ్య 5,30,707కి చేరుకుంది. యాక్టివ్ కేసుల మొత్తం ఇన్ఫెక్షన్లలో కేవలం 0.01 శాతం ఉండగా.. రికవరీ రేటు 98.80 శాతంగా ఉంది. వ్యాధి నుంచి కోలుకున్న వారి సంఖ్య 4,41,45, 445కి పెరిగిందని, కేసు మరణాల రేటు 1.19 శాతంగా నమోదైందని ప్రభుత్వం వెల్లడించింది.

దేశంలో ఇప్పటివరకు 220.10 కోట్ల డోస్‌ల కోవిడ్ వ్యాక్సిన్‌ను ప్రజలకు అందించారు. ప్రస్తుతం కర్ణాటకలో 326, కేరళలో 1,444, మహారాష్ట్రలో 161, ఒడిశాలో 88, రాజ స్థాన్‌లో 79, తమిళనాడులో 86, ఉత్తరప్రదేశ్‌లో 49, పశ్చిమ బెంగాల్‌లో 55 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

## సిట్‌కు మరోమారు
# చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)
ఉన్నవారు కాకుండా మరో ముగ్గురిని కూడా కేసులో నిందితులుగా చేర్చాలంటూ సిట్ దాఖలు చేసిన మెమోకు తెలంగాణ హైకోర్టులోచుక్కెదురయింది. కేసులో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, జగ్గుస్వామి, తుషార్, శ్రీనివాస్‌ను కూడా నిందితులుగా చేర్చాలంటూ గత నెలలో తెలంగాణ హైకోర్టును సిట్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే.అయితే హైకోర్టు సిట్ మెమోను కొట్టివేసింది. అంతేకాక ఈ మెమోను ముందుగానే కొట్టివేసిన ఏసీబీ కోర్టు తీర్పును కూడా హైకోర్టు సమర్థించింది. గడిచిన డిసెంబర్ ప్రారంభంలో సిట్ దాఖలు చేసిన మెమోను ఏసీబీ కోర్టు కొట్టివేసింది. అలాగే ఈ కేసు విచారణ చేపడుతున్న సిట్‌కు లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎలాంటి అధికారం లేదని ఏసీబీ కోర్టు. ఆ క్రమంలోనే బీఎల్ సంతోష్, శ్రీనివాస్, జగ్గుస్వామిని నిందితులుగా పరిగణించలేమని కోర్టు తెలిపింది.ఏసీబీ కోర్టు తీర్పుపై సిట్ హైకోర్టును ఆశ్రయించింది. సోమవారం విచారణ జరిపిన హైకోర్టు సిట్ మెమోను కొట్టివేసింది. కాగా, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసు మునుగోడు ఉప ఎన్నిక సమయంలో తెరమీదకు వచ్చింది. ఈ ఉదాంతం వెనుక బీజేపీ హస్తం ఉందని మొదటి నుంచి ఆరోపిస్తోంది టీఆర్ఎస్ ప్రభుత్వం. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సిట్ వాదనలను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో.. సిట్ తదుపరి అడుగులు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు. అటు ఈ కేసులో ఇటీవలే హైకోర్టు ఆర్డర్ కాపీ బయటకు వచ్చింది. 26 కేసుల జడ్జిమెంట్లను కోట్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. కేసు సీబీఐకి ఇవ్వడానికి 45 అంశాలను హైకోర్టు ప్రస్తావించింది. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రెస్‌మీట్‌ను కూడా హైకోర్టు ఆర్డర్‌లో చేర్చింది. సిట్ ఉనికిని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. కేసులో దర్యాప్తు సంస్థ తన పరిధి దాటి వ్యవహరించిందని హైకోర్టు అభిప్రాయపడింది. కోర్టుకు ఇవ్వాల్సిన డాక్యుమెంట్లను పబ్లిక్ చేశారని హైకోర్టు మండిపడింది. కేసీఆర్‌కు సాక్ష్యాలు ఎవరిచ్చారో చెప్పడంలో సిట్ విఫలమైందని హైకోర్ట్ వ్యాఖ్యానించింది. దర్యాప్తు సమాచారం కేసీఆర్‌కు చేరవేతపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సిట్ దర్యాప్తు సక్రమంగా జరిగినట్లు అనిపించట్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. సిట్ చేసిన దర్యాప్తును రద్దు చేసిన హైకోర్టు ధర్మాసనం ఎఫ్ఐఆర్ 455/2022ను సీబీఐకి బదిలీ చేసింది.

### ఎస్సారెస్పీ కాలువలో నిండిన చెత్త చెదారం

## తొలగించిన యువకులు

**రాయికల్ జనవరి 02 (ప్రజామంటలు):** రాయికల్ మండలం రామాజిపేట్ గ్రామంలో యువత ఎస్సారెస్పీ కాలువలో చెత్త చెదారం నిండి నీటికి అవరోధంగా



మారడంతో నీరు ఇండ్లలోకి ప్రవాహించగా స్పందించిన గ్రామ యువకులు చెత్తను తొలగించి కాలువను శుద్ధి చేసి నీరు కాలువలో ప్రవహించేలా అనేక కష్టాలను ఓర్చి, గ్రామశ్రేయస్సు కోరిన యువకులు ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. మాణిక్యం గంగాధర్ రవితేజ, రాజు, వసంత్, ప్రభాస్, సత్యనారాయణ, రంజిత్, అభి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్

### చీఫ్ గెస్ట్ గా స్టేట్ డీఎంఈ డా. కె. రమేశ్ రెడ్డి

**సికింద్రాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గాంధీ ఆసుప్రతిలో పేద ప్రజలకు మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించాలని స్టేట్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. కె. రమేశ్ రెడ్డి



ఆకాంక్షించారు. సోమవారం గాంధీ ఆసుపత్రి లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంఈ ఈసందర్బంగా కేకు కట్ చేసి, అందరికి న్యూఇయర్ విషెస్ చెప్పారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావు, గాంధీ టీజీజీడీఏ యూనిట్ ప్రెసిడెంట్ డా.ఎస్. రాజేశ్వర్ రావు, ఈ.ఎన్.టీ హెచ్.ఓ.డీ. డా. శోభన్ బాబు, ఆర్.ఎం.ఓ-1 డా.జయకృష్ణ, వైద్యాధికారులు, గాంధీ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### సింగిల్ విండో చైర్మెన్ బోలిశెట్టి శివయ్య

**హుస్నాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** ప్రదేశ్ కాంగ్రెస్ పిలుపు మేరకు రేవంత్ రెడ్డీ నాయకత్వంలో ఛలో ధర్నా చౌక్ కార్యక్రమంలో సందర్భంగా హుస్నాబాద్




పట్టణంలో అక్రమ అరెస్టులు చేశారు. గ్రామాల సర్పంచులు ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం జీవో తేసి బడ్జెట్ పెట్టక సాక్షన్ ఆర్డర్ పెట్టి పనులు చేయాలి అని చేసిన సర్పంచులకు ఇవాళ లక్షలు,కోట్ల అప్పు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తే వాళ్ళు ఆత్మహత్యలు చేసుకుంటే ఇప్పటి వరకు కూడా వాళ్ళను ప్రభుత్వం ఆదుకోలేదు. మరి దీని గురించి రైతులే అప్పుల బాధ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. అంటే ఇప్పుడు గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు చనిపోవడం అంటే ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనికి ఇప్పటి కైన ప్రభుత్వం స్పందించి గ్రామాల గ్రామపంచాయతీ కి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి నిధులు తెచ్చి వారి ఖాతాలో జమ చేయాలని అన్నారు.





ముక్కోటి ఏకాదశి సందర్భంగా హుస్నాబాద్ లోని శ్రీ సీతారామచంద్ర దేవాలయంలో ఎస్సై శ్రీధర్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలుపుతూ, ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

# అనాధ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలి

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు):** అనాధ పిల్లలను ప్రభుత్వమే ఆదుకోవాలని ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు. అనాధ పిల్లల సంరక్షణ, సంక్షేమం కోసం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలోని హాలో అనాధ పిల్లల హాస్టలను సోమవారం సందర్శించారు. అనాధ పిల్లలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా కో - కన్వీనర్ ఇనుముల అనిల్ మాదిగతో కలసి ముఖ్య అతిథిగా హాజరైన రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.... తల్లిదండ్రులను కోల్పోయి ఏదిక్కు లేక బాధపడే అనాధ పిల్లలకు అమ్మ నాన్న ప్రభుత్వమేనని, వారి సమగ్ర అభివృద్ధికి ఒక విధానాన్ని రూపొందించాలని, విద్య, సంరక్షణ, ఉపాధి, హక్కులు, అవకాశాల కల్పనలో ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని జీవితంలో స్థిరపడేలా ఉపాధి కల్పిస్తామని, ప్రతి జిల్లాకు ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేస్తామని, స్మార్ట్ కార్డులు, ప్రత్యేక రక్షణ చట్టాలను, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అనేక హామీలిచ్చి, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి సిఫారసులు చేసిన అంశాలను సైతం విస్మరించిందని అన్నారు. వారిని పూర్తి స్థాయిలో ఆదుకొని, ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే తల్లిదండ్రుల పాత్ర పోషిస్తుందని చెప్పి ఇచ్చిన హామీలకు కట్టుబడకుండ అనాధ పిల్లలను పక్కకు పెట్టడం భావ్యం కాదని, పాలకవర్గాలు, మనసు పెడితే సమస్యలు పరిష్కారం చెయ్యొచునని వారి విద్య, సంరక్షణ, ఉపాధి, హక్కులు, అవకాశాలు అన్నింటిని అందించవవచ్చునని అన్నారు. 23 జూన్ 2015 ప్రత్యేక హామీలను ఇచ్చి కోడళ్ళలో భిక్షాటన చేసే వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి వారి సమగ్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి



చేస్తామన్న ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘపు సిఫారసులు సైతం పుట్టి మాటలుగా పక్కకు నెట్టిందని మండిపడ్డారు. అనాధ పిల్లలను ఆదుకోవాలని కోరారు. అనాధ పిల్లల సంరక్షణ సంక్షేమము హక్కుల కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరొక మానవీయ ఉద్యమాన్ని చేపట్టనున్నామని, అనాధ పిల్లలు అధైర్యపడొద్దని మీకు అండగా మేము ఉంటామని తెలిపారు. అనాధ పిల్లల అభ్యున్నతి కోసం ఉద్యమిస్తామని తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు.

### అక్రమ అరెస్టులతో

## కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఆపలేరు

**ఎల్కతుర్తి జనవరి 02 (ప్రజామంటలు):** అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని ఆపలేరు ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీ.పి.సీ.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచుల హక్కులు, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని, గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇందిరాపార్క్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని వెళ్తున్న తరుణంలో తెల్లవారు జామున 04:50 నిమిషాలకు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె. మహేందర్ ను, గొడిషాల నరేష్ గౌడ్, అంబాల రమేష్, కడారి హరీష్ ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిఆర్ఎస్ పార్టీ తప్పిదాలను ఎక్కడ కాంగ్రెస్ పార్టీ నిలదీస్తోందన్న భయంతోనే పోలీసుల ద్వారా అక్రమ అరెస్టుల చేయించి ధర్నా కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కి పాలన చేయాలని అనుకోవడం సరైంది కాదని తెలిపారు. సర్పంచులకు, గ్రామ పంచాయతీలకు, నిధులను కేటాయించకుండా వారి నిధులను స్వాహా చేయడమే కాకుండా, వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వల్ల ఈ మధ్యకాలంలో పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వారి ఆత్మహత్యలు చూసి చలించకుండా, వారిని పట్టించుకోకుండా గ్రామపంచాయతీ వ్యవస్థను, పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ నిర్వీర్యం చేసిందన్నారు. సర్పంచుల ఆవేదన చూసి చలించి...గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లాగా గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలని, సర్పంచులకు చేసిన పనులకు బిల్లులు వెంటనే చెల్లించాలని టీ.పి.సీ.సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



కార్యక్రమం చేపడితే, ధర్నా కార్యక్రమాన్ని వెళ్తున్న సమయంలో అడ్డుకోవడం మూర?త్వమని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ అన్నారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి తీరుతామని ఆయన తెలియజేశారు. సర్పంచులు ఎవరు అధైర్య పడవద్దని వారికి (కాంగ్రెస్ పార్టీ) అండగా ఉంటుందని ఈ సందర్భంగా సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు.

### వర్చువల్ విధానంలో

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రారంభం

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జనగామ జిల్లా, న్యాయ సేవాధికార సంస్థను కోర్టుల ప్రాంగణంలో సోమవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ పి. నవీన్ రావు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థను జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. శైలజ, అదనపు కలెక్టర్, ప్రఫుల్ దేశాయ్ లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సామాన్య ప్రజలకు దగ్గరగా ఉచితంగా సత్వర న్యాయ సేవలు, సలహాలు సూచనలు అందించేందుకు 1987 సంవత్సరం లో ఈ చట్టం తీసుకురావడం జరిగిందనీ, ఎప్పుడు న్యాయ సేవలు అందించేందుకు సంస్థ ముందుంటుందని, అందుకు ప్రజలు ఈ సంస్థను వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి కోర్టు కేసులు సమస్యలు ఉన్న న్యాయ సేవ సంస్థ ద్వారా పరిష్కరించుకొని సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం జనగామ జిల్లాలో మొదటి న్యాయ సేవ సంస్థ ద్వారా కేసును పరిష్కరించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి. ఆంజనేయులు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి పృథ్వీరాజ్, అడిషనల్ జూనియర్ న్యాయమూర్తి సిహెచ్. నర్మద, జనగామ బార్ అసోసియేషన్




ప్రెసిడెంట్ ఎన్.రామ్ మోహన్ రావు, జిపి రాంగోపాల్, పి పి. బిక్షపతి, మునిసిపల్ కమీషనర్ రజిత,మెప్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్ష వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

### హరి హర క్షేత్ర దేవాలయ అభివృద్ధికి

## రూ. 1,50,000 అందజేసిన గునుకుల నారాయణరెడ్డి

**చిగురుమామిడి జనవరి 02 (ప్రజామంటలు):** ఇందుర్తి హరిహర క్షేత్రంలో సోమవారం రోజున ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనానికి వచ్చిన గునుకుల పల్లె గ్రామ వాసి రిటైర్డ్ లెక్చరర్ గునుకుల నారాయణరెడ్డి తోపాటు వారి కుటుంబ సభ్యులు హరి హర క్షేత్రం దేవాలయ అభివృద్ధికి లక్ష యాభై వేల రూపాయలు వేద పండితులకు అందజేశారు అంతకుముందు వేద పండితులు గుజ్జ రాజన్న శర్మ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో శివునికి అభిషేకం ప్రత్యేక పూజలు చేసిన గునుకుల పల్లె గ్రామవాసి యూఎస్ఏ డాక్టర్ గునుకుల సమీర్ రెడ్డి సిద్దిపేట సుషేణ హెల్త్ కేర్ ఎండి గునుకుల నారాయణరెడ్డి వంశీ రెడ్డి, నిషన్ రెడ్డి గురుకుల భాస్కర్ రెడ్డి కుమారుడు సంతోష్ రెడ్డి గాదె రఘునాథ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... స్వగ్రామమైన ఇందుర్తి హరిహర క్షేత్రం లో శివాలయంలో పునర్నిర్మాణ పనులకు సైతం గణేష్ విగ్రహంతో పాటు దేవాలయ అభివృద్ధికి ఒక లక్ష 50వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు స్వగ్రామంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని హరిహర క్షేత్రంలో వేణుగోపాల స్వామిని శివుని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆలయ కమిటీకి అనంతరం దేవాలయానికి వచ్చిన గునుకుల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు డాక్టర్ సమీర్ రెడ్డి వంశి రెడ్డి నిసన్ రెడ్డి సంతోష్ రెడ్డిలకు కండువా కప్పి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించిన అర్చకులు స్వగ్రామాన్ని మరువకుండా శివాలయం దేవాలయ అభివృద్ధికి 1,50,000 రూపాయలు





అందజేసిన గునుకుల నారాయణరెడ్డిని పలువురు అభినందించారు

### అడ్డగోలుగా

## కాలం చెల్లిన బీర్ల అమ్మకాలు

**రాయికల్ జనవరి 02 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలోని ఓ బార్ అండ్ రెస్టారెంటు లో గత రెండు రోజుల నుండి కాలం చెల్లిన బీర్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని,కాలం చెల్లిన బీర్లను ఆ బార్



అండ్ రెస్టారెంట్ యజమాన్యం ఒక్కో బీరు ఎంఆర్పీ ధర కంటే రూ.10 తో అధిక ధరలకు బెల్ట్ షాపుల నిర్వాహకులకు విక్రయిస్తున్నారని సమాచారం. సదరు బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో బీరును మరో రూ.20 కలిపి అధిక ధరకు మద్యం ప్రియులకు అంటకడుతున్నారనే ఆరోపణలు మందుబాబుల నుండి వెలువెత్తుతున్నాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా శనివారం ఆ బార్ అండ్ రెస్టారెంట్ లో బీర్లు తీసుకున్న మందు బాబులకు తలనొప్పిగా ఉందని ఆదివారం రాత్రి కూడా అదే బార్ అండ్ రెస్టారెంట్ కి బీర్లు తాగేందుకు వచ్చిన సదరు కొనుగోలు దారులకు కాలం చెల్లిన తేదీ గల బీర్లను ఇవ్వడంతో గమనించి నిర్వాహకులను ప్రశ్నించగా మాకు అలాగే వచ్చాయని వేరేది ఇస్తాం అంటూ తాగితే ఏం కాదు అని సమాధానం ఇచ్చారని, బీర్ల కాలపరిమితి దాటి సుమారు 20 రోజులు కావస్తున్నా బీరు బాటిల్ స్టిక్కర్ పై తేదిని చెరిపివేసి ఆ బార్ అండ్ రెస్టారెంట్ యజమాన్యం ప్రజలకు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కొనుగోలుదారులు ఫోన్‌లో ఎక్సైజ్, ఆహార కల్తీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

### అధ్యక్షులుగా జె. గోవింద్ నాయక్

**మల్లాపూర్ జనవరి 02 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షులుగా జరుపుల గోవింద్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా సూదిగిరాల గణేష్ లు



ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలు ఇవ్వాలని, సంక్రాంతి సెలవులో ప్రమోషన్, బదిలీలు చేపట్టాలని, నూతన గిరిజన పంచాయతీ ఏర్పడిన తాండాలలో ఉన్న పాఠశాలలో ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, నూతన గిరిజన పంచాయతీ ఏర్పడిన పాఠశాల అభివృద్ధి నిధులు పెంచాలని,దళిత గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు స్పెషల్ అలవెన్సులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య, జరుపుల గోవింద్ నాయక్, సూదిగిరాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయంలో ముక్కోటి ఏకాదశి

**సికింద్రాబాద్ జనవరి 02 ( ప్రజామంటలు):** సికింద్రాబాద్ శ్రీలక్ష్మీనారాయణ దేవాలయం, కోనేరు వీధిలోని శ్రీవెంకటేశ్వర



పెరుమాళ్ ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేలాది మంది భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆలయంలోనికి వెళ్ళి శ్రీస్వామి వార్లను దర్శించుకున్నారు. మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి ఈసందర్బంగా ఆలయాలకు వెళ్ళి శ్రీస్వామి వార్లను దర్శించుకొని పూజలు చేశారు. వేదపండితులు ఆయనను స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, పరిమళ తీర్థ, ప్రసాదాలను అందచేసి, స్వామివారి ఆశీర్వచనాలు తెలిపారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ వసంత నర్సింగ రావు, నాయకులు దయానందరావు, సీకే.నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా సింగపూర్ సురేష్ వర్ధంతి సందర్భంగా ఫ్రెండ్స్ ముసిపట్ల విజయ్ కుమార్, కొలిపాక సుమన్, ఆంజనేయులు, సుభాష్, రియాజ్ మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ రైల్వే స్టేషన్ దగ్గర అన్నదానం. పాల్గొన్న ఫౌండేషన్ తుంగ కౌశిక్, బొట్ల ప్రవీణ్ కుమార్ దేవరాజ్.



## శ్రీవారిని దర్శించుకున్న ఎర్రబెల్లి

**తిరుమల,జనవరి2(ప్రజామంటలు):** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా తిరుమల చేరుకున్న ఆయన సోమవారం వేకువజామున శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలంతా బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు.ఏటా వైకుంఠ ఏకాదశి నాడు తిరుపతికి రావడం తనకు ఆనవాయితీ అని, ఆ శ్రీవారిని దర్శించుకోవడం అదృష్టమని తెలిపారు. శ్రీవారి ఆశీర్వాదం, అనుగ్రహం సీఎం కేసీఆర్‌కు ఉన్నాయని, ఆ అనుగ్రహంతో మరెన్నో ప్రజోపయోగ పనులు చేస్తారని వెల్లడించారు.

## ధర్మపురిలో వైభవంగా ముక్కోటి

### స్వామిని దర్శించుకున్న మంత్రి కొప్పల

**ధర్మపురి,జనవరి2(ప్రజామంటలు):** ముక్కోటి ఏకాదశి వేడుకలు జగిత్యాల జిల్లా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. సోమవారం తెల్లవారు జామున ఉత్తర ద్వారా మంత్రి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం



స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని లక్ష్మీనరసింహస్వామివారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ దంపతులు, జిల్లా కలెక్టర్ రవి దంపతులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిని తెలంగాణ లాగా అభివృద్ధి చేస్తాం

### కాళేశ్వరం తరహాలో పోలవరం పూర్తి చేస్తాం: మంత్రిమల్లారెడ్డి

**తిరుమల,జనవరి2(ప్రజామంటలు):** ఎపిలో అధికారంలోకి బిఆర్ఎస్ రాగానే తెలంగాణ లాగా ఇక్కడా అభివృద్ధి చేస్తామని తెలంగాణ మంత్రి మల్లారెడ్డి చెప్పారు.




రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే కాళేశ్వరం తరహాలో పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తాన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంత్రి మల్లారెడ్డి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 175 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందని అన్నారు. రాష్ట్రానికి ఇప్పటివరకు ప్రత్యేక హోదా రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి దేశవ్యాప్తంగా మంచి స్పందన వస్తున్నదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో గత ఏమిదేండ్లలో తెలంగాణలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు పార్టీని ఆదరిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి 175 నియోజకవర్గాల్లో పోటీ చేస్తామన్నారు. విజయం సాధించడం ఖాయమన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

**నిర్మల్,జనవరి2(ప్రజామంటలు):** నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో రైతాంగానికి సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలనే లక్ష్యంతో సర్కారు ముందుకు వెళ్తున్నది. ఇప్పటికే ప్రాజెక్టుల పూర్తిపై కెసిఆర్ దృష్టి పెట్టారని ఐడిసి చైర్మన్ వేణుగోపాచాలచారి అన్నారు. పనులు పూర్తి చేసి.. రైతాంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. నిర్మల్ జిల్లాలో గోదావరి ఆధారితంగా సదర్‌మాట్ బ్యారేజ్, కాళేశ్వరం ప్యాకేజీ 27, 28 పనులు ఆదిలాబాద్ జిల్లాలో పెనుగంగపై చనాక -కోరట బ్యారేజీ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కాళేశ్వరం 27, 28 ప్యాకేజీ పనులతో నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు ప్రస్తుతం చేపడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో పెనుగంగపై చనాక కోరట బ్యారేజీని నిర్మిస్తున్నారు.

## పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు...

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం,జనవరి2(ప్రజామంటలు):** ఉమ్మడి జిల్లాలో ప్రజలకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శు భాకాంక్షలు చెప్పారు. ప్రజల ఆశిస్సులతో పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పట్టణాల అభివృద్ధిని టిఆర్ఎస్ మాత్రమే చేయగలదని చెబుతున్నారు. అభివృద్ధికి అందరం చేయిచేయి కలుపుదామని పిలుపునిచ్చారు. పట్టణాన్ని సుందరీకరించడమే కర్తవ్యమన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, మినీ స్టేడియం, మినీ ట్యాంక్‌బండ్, మోడల్ కూరగాయల మార్కెట్ రూపుదిద్దు కుంటున్నాయని అన్నారు. పట్టణ ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేయాలన్న ఆకాంక్ష ఉందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణా భివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకొచ్చారన్నారు. పట్టణంలో మట్టిరోడ్లు లేకుండా చేస్తామన్నారు. పట్టణా భివృద్ధిలో ఏ మాత్రం వెనుకాడకుండా ముందుకు సాగుతున్నామని, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. పట్టణ ప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రకారం ఆలోచించి టీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు.

# అభివృద్ధిలో భాగమే 24గంటల కరెంట్

### రైతు సంక్షేమ పథకాల్లో తెలంగాణ నంబర్ వన్
### కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు చేయాలి
### రైతు సంక్షేమ కార్యక్రమాలు చేసి చూపాలి: కడియం

**వరంగల్,జనవరి2(ప్రజామంటలు):** ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు, అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని 24గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం అని అన్నారు.అలాగే రైతుబంధు, రైతుబీమా వంటి పతకాలు రైతులకు తోడ్పాటుగా నిలిచాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇవి ఎందుకు ఇవ్వడం లేదో చెప్పా లన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్నాదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు ఏర్పడుతాయన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇస్తున్నామన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా సబ్‌స్టేషన్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. మరిన్ని నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కూడా ప్రాతిపాదనలు పంపినట్లు చెప్పారు. పారిశ్రామిక, విద్య, వైద్యం వంటి అన్నిరంగాల అభివృద్ధికి ప్రణాళిక తయారవుతోందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ,



అభివృద్ధిపై బిజెపి నేతలు చేస్తున్న విమర్శలను ఖండించారు. ఏడాదిపొడవునా గోదావరి జలాలు అందించేలా తుపాకుల గూడెం వద్ద గోదావరిపై ఆనకట్ట కడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతుబంధు,రైతుబీమా, నిరంతర విద్యుత్ పథకాలతో తెలంగాణలో రైతులకు తిరుగు లేకుండా పోయిందని అన్నారు. ఈ పథకాలతో తెలంగాణలో బిజెపి,కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ లేకుండా పోవడంతో నానాయాగీ చేస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అధిక నిధులు వెచ్చిస్తున్నా రన్నారు. గతంలో ఇలా కార్యక్రమాలు జరిగిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఎన్నడూ ఇలా చేయలేదన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. సాగునీరు కోసం బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లు నిర్మాణం కాబోతున్నాయన్నారు. సబ్బండ కులాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతు న్నారన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా ఎదుగాలన్న సంకల్పంతో సబ్సిడీపై గొర్రెలు, ఏడాది పాటు ఉచిత దాణాను అందిస్తున్నారన్నారు. గీత కార్మికులు, మత్స్య కార్మికులు, చేనేత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేకులు టిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. గత పాలకులు చేయని అభి వృద్ధిని టీఆర్ఎస్ పాలనలో చేసి చూపిస్తున్నామని అన్నారు. ప్రతి పక్షాలు ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించలి, ఈ కార్యక్రమాలను ఇతరరాష్ట్రాల్లో అమలు చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు.

# దేశానికి ఆదర్శంగా రైతు సంక్షేమ పథకాలు

### తెలంగాణ రైతాంగం దశ తిరిగిందన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
### బిజెపి నేతలు ఇప్పటికైనా నిజాలు తెలుసుకోవాలి

**జగిత్యాల,జూన్2(ప్రజామంటలు):** దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో మాత్రమే రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలవు తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. వారి కోసం అనేక పథకాలు పెడుతూ వారి అభివృద్ధి లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుఓందని ఎమ్మెల్యే అన్నారు.

దేశంలోనూ ఈ పథకాలు అమలుకు బిఆర్ఎస్ కృషి చేస్తుందని అన్నారు. రైతుబంధు అన్నది కేవలం తెలంగాణలో మాత్రమే అందుతున్న కార్యక్రమమని అన్నారు. దాదాపు 50వేల కోట్లు అందచేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ పెట్టుబడి కొరకు ఎకరాకు రూ.పది వేల సహాయం, మిషన్ కాకతీయ ద్వారా సాగునీరు అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రమాద బీమా సదుపాయం ద్వారా ఐదు లక్షల నగదు మృతుడి కుటుంబానికి అందిస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. బిజెపికి ఇవన్నీ కనిపించడం లేదా అని సంజయ్ అన్నారు. తెలంగాణలో అమలవుతున్న అనేక పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. సంక్షేమ కార్యక్ర మాలకు అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే సంకల్పంతో రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం అందించే కార్యక్రమం దేశానికే ఆదర్శమని అన్నారు. ఎకరాకు రెండు పంటలకు రూ.10వేలు అందించడం ద్వారా రైతాంగాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటకు తీసుకురావాలన్నది లక్ష్యమని చెప్పారు. రైతుల కుటుంబాలకు మరింత భరోసాగా నిలిచేందుకు రైతులకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తుందని, ప్రతిరైతుకు రూ.5 లక్షలు బీమా వర్తించేలా ఈ పథకం అమలు జరుగుతుందన్నారు.

బీమా ప్రీమియం ప్రతి సంవత్సరం ప్రభుత్వమే చెల్లించడం ద్వారా రైతులపై ఎలాంటి భారం లేకుండా ఈ పథకం అమలు చేయనుందని, ఈ పథకం సైతం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

# పల్లె ప్రగతితో గ్రామాలకు మహర్దశ

### సర్పంచ్‌లు బాధ్యతతో ముందుకు సాగాలి: జడ్పీ ఛైర్మన్ పాగాల

**జనగామ,జనవరి2(ప్రజామంటలు):** పల్లె ప్రగతి కోసం చేపట్టిన ప్రగతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జెడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాలు బాగు పడాలంటే ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉందన్నారు. జనగామ జిల్లా పేరును నిలబెట్టే ప్రయత్నం చేయాలన్నారు. ఈ మేరకు ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు సర్పంచులను సమన్వయం చేసుకుని పారిశుధ్యం, వైకుంఠధామాల నిర్మాణం తదితర కార్యక్రమాలు సాగుతాయని అన్నారు. చెట్లను పెంచినట్లయితే సకాలంలో వర్షాలు కురుస్తాయని, రైతుల భూముల్లో ఫాంపాండ్‌లు, ఇంకుడుగుంతలు తప్పని సరిగా నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేసిన 30రోజుల కార్యక్రమంలో గ్రామంలోని పారుశుధ్యం, నీటి సంరక్షణ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కరువు జిల్లా పేరును తీసేయాలని అందుకు తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండిం చాలని రైతులను కోరారు. జనగామ జిల్లాలో ప్రతీ వర్షపు నీటి బొట్టు వృధాగా పోకుండా భూగర్భంలో ఇంకేలా ఒడిసిపట్టే బృహత్తర కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యం తో ఉద్యమంలో చేపట్టాలని జెడ్పీచైర్మన్ పాగాల పిలుపునిచ్చారు. తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడే ఎగువ ప్రాంతాన్ని కేంద్రం జలశక్తి అభియాన్ కింద ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడి కరువు, దుర్భిక్ష పరిస్థితులు దేశం గుర్తించిందని, అయితే అధికారులు, ప్రజల నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఇప్పటికే నీటి సంరక్షణ కోసం జిల్లాలో రూ.2కోట్లు చేశామని అన్నారు. భూగర్భంలో జలసంపద అడుగంటి పోవడానికి ప్రధాన కారణం అడవుల శాతం తగ్గిపోయి వర్షాలు సమృద్ధిగా కురియక పోవడం అన్నారు. నీటిని పొదుపుగా వాడుకుంటూ వర్షం కురిసిన సమ యంలో ప్రతీ చుక్కను కాపాడుకుంటే తప్ప భవిష్యత్ ఉండదన్నారు. నీటి సంరక్షణ పనులు చేపట్టాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అందుకే వరుణుడు కరుణించినప్పుడే ఒడిసిపట్టుకునే చర్యలను ప్రారం భించాలన్నారు. ఒకపక్క ఉన్న నీటిని కాపాడు కుంటూ మరొపక్క వర్షపునీరు వృధాగా పోకుండా సంరక్షించుకునే దిశగా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని కోరారు. పంటలకు కోతుల వల్ల తీవ్రనష్టం వాటిల్లుతుందన్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కోతుల బెడద నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయం ప్రధాన వృత్తిగా జీవించే రైతులకు మరింత అండగా నిలిచేందుకు ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయం, అనుబంధంగా మరిన్ని పనులకు అనుసంధానం చేయాలని కోరారు. నీటిని వృథా చేయకుండా వేస్టేజీ వాటర్‌ను సైతం సద్వినియోగం చేసుకునేలా అధికారుల సూచనలు పాటించి రాబోయే తరాలకు కానుక ఇవ్వాలన్నారు. కరువు జిల్లా అని ఇక్కడి వారందరికి తెలుసు కరువును పారదోలడానికి విరివిగా చెట్లను నాటి, వాననీటిని ఒడిసిపట్టాలన్నారు. అందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకోని కాళేశ్వరంలో నీటిని ఒడిసిపట్టినట్లు ప్రజలు వాన నీటిని ఒడిసిపట్టి నీటి నిల్వలను పెంపొందించుకోవాలన్నారు.

## హిందూ దేవుళ్లను కించపరిచే వారిపై చర్యలు

### మంత్రి ఇంద్రకరణ్‌ను కోరిన అయ్యప్ప భక్తులు

**హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు):** మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని రాష్ట్ర అయ్యప్ప ఐక్యవేదిక ప్రతినిధులు కలిశారు. హిందూదేవుళ్లను, అయ్యప్ప స్వామిని కించ పరుస్తూ... వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో హిందూ దేవతలపై ఎవరూ అనుచిత వ్యాఖ్యలు చేయకుండా చర్యలు తీసుకోవాల న్నారు. బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ పెట్టాలని.. అతనితో పాటు ఆ రోజు స్టేజ్?పై ఉన్న అందరినీ అరెస్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెంజర్ల రాజేష్ అనే వ్యక్తి తన యూట్యూబ్ ఛానల్?లో హిందూ దేవుళ్లను కించపరుస్తూ వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆరోపించారు. అతన్ని వెంటనే అరెస్ట్ చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు.

## బొల్లారం పిఎస్ ముందు కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

### రేవంత్ అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

**హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు):** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అరెస్ట్ ను నిరసిస్తూ హైదరాబాద్ బొల్లారం పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగాకు. రేవంత్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దీంతో పీఎస్ ముందు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కేసీఆర్ దిష్టిబొమ్మ దహనాన్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. అయితే సర్పంచుల నిధులు దారిమళ్లించిన కేసీఆర్... పెద్ద దొంగ అంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.

## దిశ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు విచారణ వాయిదా


**హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు):** దిశ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి కమిషన్ నివేదికపై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. ఎన్‌కౌంటర్‌కు గురైన బాధితుల తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ వృందా కార్వేల్ వాదనలు వినిపించారు. ఎన్‌కౌంటర్ జరిగిన తీరును వృందా కార్వేల్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. పోలీస్ కస్టడీలో ఉన్న నలుగురు నిందితులను సీన్ రీకన్స్ట్రక్షన్ పేరుతో ఎన్‌కౌంటర్ చేశారని న్యాయవాది తెలిపారు. సీసీ టీవీలో లారీని చూసి మొదట గుర్తు పట్టింది ఓనర్ శ్రీనివాస్ రెడ్డి అని పోలీసులు తెలిపారు. కానీ కమిషన్ ముందు శ్రీనివాస్ రెడ్డి ఈ విషయం వెల్లడించలేదు. కాగా ఈ కేసుకు సంబంధించి ఈనెల 23న ప్రభుత్వం వాదనలు వినిపించనుంది. దీంతో తదుపరి విచారణను హైకోర్టు 23కు వాయిదా వేసింది.



## కొనసాగుతున్న రైతుబంధు పంపిణీ

### ఐదోరోజు రైతుల ఖాతాల్లో 265.18 కోట్ల జమ

**హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమ అవుతోంది. ఐదో రోజు లక్షా 51 వేల 468 మంది రైతుల ఖాతాల్లో




265.18 కోట్ల నగదు జమ అయింది. 5 లక్షల 30 వేల 371.31 ఎకరాలకు నిధులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ముఖాల్లో ఆనందం చూడటమే సీఎం కేసీఆర్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ లేక, సాగునీళ్లు లేక రైతాంగం వ్యవసాయం వదిలేసి వలసబాట పట్టారని గుర్తు చేశారు. బోరు బావుల కింద వ్యవసాయం చేయలేక రైతాంగం నష్టాల పాలయ్యారు. కేవలం ఎనిమిదేండ్లలోనే తెలంగాణ వ్యవసాయ రంగ స్వరూపం మారిపోయిందన్నారు. రైతు బంధు, రైతుబీమా, ఉచిత కరెంట్ పథకాలు చారిత్రాత్మకమైనవి అని తెలిపారు.

## అయ్యప్పస్వామిపై ఉద్దేశ్యపూర్వక వ్యాఖ్యలు


### పోలీస్ రిమాండ్ రిపోర్టులో బైరి రమేశ్ ?

**హైదరాబాద్,జనవరి2(ప్రజామంటలు):** అయ్యప్పస్వామి పుట్టుకపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ నేరం ఒప్పుకున్నట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేసినట్టు అంగీకరించారన్నారు. ఉద్దేశపూర్వకంగానే బైరి నరేష్‌ను కార్యక్రమానికి పిలిచినట్లు హనుమంతు ఒప్పుకున్నారని రిపోర్టులో ఉంది. నరేష్‌పై గతంలోనే పలు కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. హనుమకొండలో రెండు కేసులు, నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు తెలిపారు. రెండు రోజుల క్రితం నరేష్?ను అరెస్ట్ చేసిన పోలీసులు పరిగి సబ్ జైలుకు తరలించారు. కాగా అయ్యప్పస్వామిపై బైరి నరేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్పస్వాములు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. హిందువుల మనోభావాలను కించపరిచాడంటూ నరేష్ ను కొందరు అయ్యప్ప స్వాములు చితకబాదారు. ఇప్పటి వరకు 200 పోలీస్ స్టేషన్లలో నరేష్ పై కేసులు నమోదైనట్లు తెలుస్తోంది.

## సిఎం కెసిఆర్ రైతు బాంధవుడు

### ఎమ్మెల్యే జోగు రామన్న వెల్లడి

**ఆదిలాబాద్,జనవరి2(ప్రజామంటలు):** పత్తి, ధాన్యం తదితర పంటల కొనుగోళ్లకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో కందుల కొనుగోళ్లు



నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. మార్కెట్ యార్డులో కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మేరకు కొనుగోలు చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా వీటిని కొనుగోలు చేయనుం దన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడని, వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. రైతుబంధు వారోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ, రైతుల పక్షపాతిగా దేశంలోనే లేనటువంటి రైతుబంధు పథకాన్ని పెట్టి ఆదర్శంగా నిలిచారని, ఈ నెల 10 తేదిలోపు 50 వేల కోట్ల రూపాయల పంట పెట్టుబడి సహాయం అందజేస్తు న్నారని అన్నారు. ఆయనకు ప్రతి రైతు ధన్యవాదాలు చెప్ప వలసిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తులో రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు మరిన్ని చేపట్టనున్నారని పేర్కొన్నారు.


## ప్రజావాణి దరఖాస్తులను

# పరిశీలించి, వెంటనే పరిష్కరించాలి

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు):** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ సిహెచ్ .శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రజావాణి నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు. శాఖల వారీగా పెండింగ్ నివేదికలను పరిశీలించి వాటి యొక్క వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని శాఖల వారీగా అధికారులతో మాట్లాడారు. ఈ ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 44, డిపిఓ 2, డి ఆర్ డి ఓ,2, ఎస్సీ కార్పొరేషన్ 3, హౌసింగ్ 2, పోలీస్ 2, మున్సిపల్ 6, తదితర డిపార్ట్మెంట్లు దరఖాస్తులు కలిపి (65) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు, వాటి నివేదిక తయారుచేసి వివరాలు సమర్పించాలన్నారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మనసూరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జనగామ మండల కన్వీనర్ వంగపల్లి వినోద్ కుమార్ నియమించిన జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్

## కలెక్టర్ కార్యాలయంలో

# తొలగించిన స్వీపర్లను వెంటనే తీసుకోవాలి

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గత 11 మాసాల నుండి పనిచేస్తున్న ఆరుగురు స్వీపర్లను ఇటీవల తొలగించారని వారిని



వెంటనే యధావిధిగా పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ జిల్లా కోశాధికారి విజేందర్ కార్మికులతో కలిసి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ.... వారిని అవుట్సోర్సింగ్ పరిధిలో తీసుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ కార్మికులు నగర సునీత బొల్లం విజయ, గోలి సునీత, తిప్పారపు విజయలక్ష్మి, జోగు పుష్ప, అలేఖ్య పాల్గొన్నారు.

## తెలంగాణ

# ఉద్యమ నాయకులు శ్రీధర్ రెడ్డి మృతి

**సామాజిక తత్వవేత్త, బి.ఎస్. రాములు సంతాపం**

**హైదరాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** యం. శ్రీధర్ రెడ్డి 1969 జైతెలంగాణ ఉద్యమంలో నాయకుడు సుప్రసిద్ధుడు. కవిగా పలు కవితా సంపుటాలు వేసి మంచి కవిగా ప్రసిద్ధుడయ్యారు. స్నేహశీలి. మంచి మిత్రుడు. సోమవారం మద్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్ కేర్ హాస్పటల్ తుదిశ్వాస విడిచారని 1969 తెలంగాణ ఉద్యమ నాయకులు పి.జె. సూరి తెలిపారు. తీవ్ర సంతాపం తెలియ జేస్తున్నాను. వారి జీవితం కృషి తెలంగాణ చరిత్రలో అవిభాజ్యంగా కొనసాగుతుంది. వారికి జోహార్లు నివాళి. మంగళవారం అంత్య క్రియలు జరుగుతాయని 1969 తెలంగాణ ఉద్యమ నాయకులు తెలిపారు.



సిడ్నీ ఆస్ట్రేలియాలో ఉండడం వల్ల అంత్యక్రియలకు హాజరు కాలేక పోవడం బాధగా ఉందని సామాజిక తత్వవేత్త, తెలంగాణ ఉద్యమ కారులు బి.ఎస్. రాములు తెలిపారు.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనగామ అంబేద్కర్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, స్వామివారికి ప్రత్యేక పుష్పార్చన, అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నదానం.

# ముక్కోటి ఏకాదశి వేళ పోటెత్తిన భక్తజనం





**ఉత్తరద్వారం నుంచి స్వామి వార్లను దర్శించుకున్న భక్తులు**

**సికింద్రాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పద్మారావునగర్, సీతాఫల్ మండి ప్రాంతాల్లోని పలు దేవాలయాలు భక్తులతో రద్దీతో పోటెత్తాయి. ఆలయాల్లోని ఉత్తరద్వారం నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు సోమవారం ప్రాత:కాలం నుంచే ఆలయాల వద్ద భక్తులు క్యూ లైన్ లో నిల్చున్నారు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో నామాలగుండు కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. ప్రాత:కాలం 3 గంటలకు వైకుంఠ ఏకాదశి పూజలు, ఉత్తరద్వారం, సర్వదర్శనాలను ఆలయ ఛైర్మన్ నోముల ప్రకాశరావు ప్రారంభించారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగితేలారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్టింగుల వద్ద భక్తులు సెల్ఫీలు



తీసుకుంటూ సందడి చేశారు. ఆకాంక్ష క్యాటరర్స్ అధినేత వేణుమాధవ్ ఆధ్వర్యంలో ప్రసాదం, ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్లను పంపిణీ చేశారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, కార్పోరేటర్లు సామల హేమ, కంది శైలజ, ప్రసన్నలక్ష్మీ, సునీత, బీజేపీ నాయకులు మేకల సారంగపాణి, బండ చంద్రారెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు తలసాని సాయికిరణ్, గుర్రం పవన్కుమార్, రామేశ్వరగౌడ్, కిషోర్గౌడ్, త్రినేత్రగౌడ్ పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో...**

శ్రీనివాసనగర్ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడులకు కనుల పండువగా నిర్వహించారు. స్వామివారి ముఖచిత్రంతో రూపొందించిన క్యాలెండర్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఆలయ ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, ఈఓ రాజేష్కుమార్లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**బాలాంజనేయస్వామి ఆలయంలో...**

చిలకలగూడ సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయంలో ఆలయ ఫౌండర్ట్రస్టీ నాగులూరి సాయిబాబా నేతృత్వంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్ను ఆవిష్కరించి భక్తులకు పంపిణీ చేశారు.

# యువకులు రక్తదానం చేయడం అలవర్చుకోవాలి

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు) :** త్యాగానికి ప్రతీక అయిన రక్తదానం చేయడం ఆరోగ్యవంతులైన ప్రతి యువకుడు అలవర్చుకోవాలని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. అవిభక్త వరంగల్ జిల్లా పరిది లో గల 320ఎఫ్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడంవల్ల జరిగే శారీరక మార్పులు ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునే సేవా ప్రక్రియ నా



గవర్నర్ లయన్ కన్న పరశురాములు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కామాక్షి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జనగామ జిల్లా కేంద్రంలో గల 10 లయన్స్ క్లబ్ లు జనగామ, ఆబాద్, మిలీనియం, సెంటేనియల్, సూర్య, డైమండ్స్, శ్రీసాయి, ఒంసాయి, గ్రేటర్, బి. బాయ్స్ లకు చెందిన 50 మంది లయన్స్ రక్తదానం చేశారు. ప్రత్యేకించి జోన్ ఛైర్మన్ కే. రాజశేఖర్ రెడ్డి, క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు కే. ఉప్పలయ్య, బచ్చు రమేశ్, పి. వెంకట్ రెడ్డి, బి. బాల భరద్వాజ్, గూడ రాజాబోస్, జి. రామకృష్ణ, రేనుకుంట కృష్ణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృష్ణజీవన్ బజాజ్, పి. సంజయ్ కుమార్, జి. కిషోర్ కుమార్ తదితరులు రక్తదానం చేసినవారిలో ఉన్నట్లు జిల్లా క్యాబినేట్ కార్యదర్శి నాగబండి రవీందర్ తెలిపారు. విజయ బ్లడ్ బ్యాంక్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. త్యాగ గుణానికి నిదర్శనమైన రక్తదానం చేసిన దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు తన పుట్టిన రోజు సందర్భంగా జిల్లాలో నీ అనేక క్లబ్ లు జనగామ, పాలకుర్తి, తొర్రూరు, డోర్నకల్, వరంగల్, హన్మకొండ, ఘనపూర్, రఘునాథపల్లి, ములుగు, చర్యల, బచ్చాన్నపేట తదితర ప్రాంతాలలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన క్లబ్ ల సారధులను గవర్నర్ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినేట్ కోశాధికారి అల్లాడి ప్రభాకర్ రావు, నాయకులు శ్రీరాం శ్రీనివాస్, జి. ప్రమోద్ కుమార్ గుప్తా, ఇ. ప్రతాప్ రెడ్డి, ఫజ్జురి గోపయ్య, వై. సంజీవరెడ్డి, డా. బాలాజీ, మహమ్మద్ గౌస్ మోహిఉద్దీన్, ఎల్. శంకర్ లింగం, రవి నాయక్, టి. క్రిష్ణారెడ్డి, గట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప సామూహిక

# మహా పడిపూజ మహోత్సవం

**హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్**

**గొల్లపల్లి జనవరి 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూరు లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నూతన సంవత్సర పర్వదినాన అయ్యప్ప స్వాముల పెడుతుల్లాటలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప స్వామి శోభాయాత్ర మహిళల కోలాట ఆటలు స్వాములు ఆటలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమం





అయ్యప్ప దీక్ష స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక మహా పడిపూజ మహోత్సవ పూజా కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. జగిత్యాల గుంజపడుగు గురు స్వాములు నీలం దశరథ రెడ్డి, బ్రహ్మశ్రీ కట్ట సత్యనారాయణ, సీనియర్ గురుస్వాములు గందె వేణు, గంధం పరంధాములు, అల్లాడి వెంకన్న, గురుస్వాముల పూజ మంత్రో చరణల మధ్య అయ్యప్ప మహా పడిపూజ జరిగింది 18 వ సారి నారికేలా గురు స్వామిగా తొట్ల లక్ష్మీరాజం కు గురు దండన నరికేళం స్వీకరించారు నిర్వహించారు. అలాగే మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు, గురుస్వాములు బొమ్మన కుమార్ గర్వందుల గంగయ్య, గర్వందుల మల్లయ్య, పప్పుల వెంకన్న, అల్లాడి రాజన్న, బొమ్మన నరేందర్, ముక్తామని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మన కుమార్ నారికేలా గురు స్వామి లక్ష్మీ రాజంకు గురుదండన నారికేళం సన్మాన పత్రం అందజేశారు.

జగిత్యాల బ్రాహ్మణవీధి హరిహరాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఆలయాన్ని సర్వాంగ సుందర అలంకరణ. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మూలమూర్తులను దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. వైదిక క్రతువును కంజర్ల అనంతచార్యులు సిరిసిల్ల రఘుపతి శర్మ, శ్రీధర గణపతి శర్మ, రాజగోపాల్ రావు, నేరెళ్ల శ్రీనివాస్ ఆచారి సిరిసిల్ల గణపతి శర్మ



## సుందరగిరి వెంకన్నను

# దర్శించుకున్న మంజులరెడ్డి

**చిగురుమామిడి జనవరి 02 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని సోమవార%శీ%



ఉత్తరద్వారం ద్వారా శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి వారు మాట్లాడుతూ.... హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియచేస్తూ, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అ దేవున్ని కోరుకున్నాను అన్నారు..ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు మంజులరెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మంజులక్క యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పాండమిక్లో

# గాంధీ వైద్యుల సేవలు చారిత్రాత్మకం

**గాంధీ సూపరింటెండెంట్ ను కలిసిన సంఘ సేవకులు జైపాల్ రెడ్డి**

**సికింద్రాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజారావును సోమవారం ప్రముఖ సంఘ సేవకులు, కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సూపరింటెండెంట్ రాజారావుకు పుష్పగుచ్ఛాన్ని అందించిన జైపాల్ రెడ్డి నూతన సంవత్సర 2023 శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో



ఉండాలని ఆకాంక్షించారు. కోవిడ్ పాండమిక్ లో తమ ప్రాణాలను ఎదురొడ్డి వేలాది మంది పాజిటివ్ పేషంట్లను కాపాడిన సూపరింటెండెంట్ డా. రాజారావు, డాక్టర్ల బృందాన్ని జైపాల్ రెడ్డి అభినందించారు.

# తెలంగాణ ఉద్యమకారుడు శ్రీధర్ రెడ్డి మరణం

**రాపోలు ఆనంద భాస్కర్ సంతాపం**

**హైదారాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** 1969–72 తెలంగాణ ఉద్యమ నాయకుడు, సీనియర్ రాజకీయ వేత్త డా.ఎం. శ్రీధర్ రెడ్డి మరణం పట్ల మాజీ రాజ్యసభ సభ్యుడు, బి.ఆర్.ఎస్. నాయకుడు రాపోలు ఆనంద భాస్కర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి, ప్రగాఢ నిబద్ధత అసమానమైనది. డాక్టర్ శ్రీధర్ రెడ్డి మరియు ఆయన



సంయుక్త తెలంగాణ ప్రజా సమితి నాయకత్వంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆధారిత పోరాటం, తదుపరి ఎన్నికల పోరాటం అసాధారణమైనవి, సంచలనాత్మకమైనది. అతను గెలవలేకపోయినప్పటికీ 1970లలో అద్భుతమైన ప్రచారాన్ని అందించాడు. తర్వాత 1990 లలో, మాజీ కేంద్ర మంత్రి జి. వెంకట్ స్వామి నాయకత్వంలో డాక్టర్ శ్రీధర్ రెడ్డి తో కలిసి మెలిసి ఉండటం నాకు మధురమైన జ్ఞాపకాలను మిగిల్చిందని ఆయనతో ఉన్న అనుబంధాన్ని రాపోలు ఆనంద భాస్కర్ గుర్తుచేసుకొన్నారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని నా ప్రార్ధనలు మరియు వారి కుటుంబ సభ్యులకు మరియు ఆయన సహచరులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.



తరిగొప్పుల మండల కేంద్రములో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో కేక్ కట్ చేసి వారికి పండ్లు పంపిణీలో పాల్గొన్న ఎడ్ల నవీన్, వగలబోయిన యాదగిరి, ఎండి యాకుబ్, సాయి రెడ్డి, బట్టు మహేందర్, తిరుపతి నాయక్, దామెర లూకా, అంకం సత్తయ్య, యూసుఫ్, తదితరులు

## వైకుంఠ ఏకాదశి పర్వదినాన వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ రవిచంద్ర

**హైదారాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సమేతంగా కలియుగ ఇష్ట దైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం



మాదిరిగానే యావత్ దేశం సుభిక్షంగా వర్ధిల్లాలని వారు భగవంతున్ని వేడుకున్నారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావుకు ఉన్నాయని, వారి కరుణా కటాక్షాలతో రాష్ట్రానికి, దేశ ప్రజలందరికి మరెన్నో మంచి పనులు చేస్తారని రవిచంద్ర చెప్పారు.

## జగిత్యాలలో సూపర్ లగ్జరీ బస్సును ప్రారంభించిన కలెక్టర్ రవి

**జగిత్యాల జనవరి 02 (ప్రజామంటలు):** డిపోకు నూతనంగా వచ్చిన సూపర్ లగ్జరీ బస్సును సోమవారం జిల్లా కలెక్టర్ గుగులోతు రవి ప్రారంభించారు.



జిల్లాలో కోరుట్ల, జగిత్యాల డిపోలకు ఒక్క బస్సు చొప్పున వచ్చినట్లు తెలిపారు. ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలు ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మంద మకరంద, డిటిఓ శ్యామ్ నాయక్, జిల్లా వైద్యాధికారి శ్రీధర్ మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ నరేష్డి,పో మేనేజర్ వెంకట నరసప్ప, ఫోర్మెన్ కవిత, ఈడబ్ల్యూబిసభ్యురాలు రమారాణి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేగం వద్దు ప్రాణం ముద్దు

**హుస్నాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని: స్థానిక శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు వేగం వద్దు ప్రాణం ముద్దు అనే



నినాదం శ్రీ చైతన్య పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, అతివేగం ప్రమాదకరం అని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని స్లోగన్స్ ద్వారా ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, డీన్ సతీష్. ఏవో తిరుపతి,నాసా ఇంచార్జ్ కృష్ణవేణి, ప్రైమరీ ఇంచార్జ్ అశ్విని, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ నిరోష, పీటి రాజు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్నాకు వెళ్తున్న యువజన కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**భీమదేవరపల్లి జనవరి 02 (ప్రజామంటలు):** గ్రామ పంచాయతీలకు బిల్లులు రాక గ్రామ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితుల్లో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమానికి వెళు



తున్నారనే సమాచారంతో మండల యువజన కాంగ్రెస్ నాయకులను సోమవారం ముల్కనూర్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో యువజన కాంగ్రెస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్, నాయకులు వల్లపు జగన్, షేక్ అఫ్రీద్, షేక్ మౌలానా ఉన్నారు.

# ధర్మపురిలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**స్వామిని దర్శించుకొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత, ఇందరపు రామన్న (రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి జనవరి 02 (ప్రజామంటలు):** ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి లోని శ్రీక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో సోమవారం వైకుంఠ (ముక్కోటి ఏకాదశి) వేడుకలు కన్నుల పండువగా,



వైభవోపేతంగా జరిగాయి. ఉదయాత్ పూర్వం వేద మంత్రోచ్ఛారణల మధ్య, అర్చకులు పవిత్ర జలాలను కొనితెచ్చి లక్ష్మీ సమేత శ్రీ యోగానంద,శ్రీ ఉగ్ర నారసింహ, శ్రీ వేంకటేశ్వర స్వాముల మూల విరాట్టులను సాంప్రదాయ విధి విధాన రీతిలో, మహాక్షీరా భిషేకాది ప్రత్యేక పర్వదిన పూజలు నిర్వహించారు. అనంతరం సర్వాంగ సుందరంగా అలంకృతులైన స్థానిక ఇలవేల్పులను దేవస్థాన ప్రాంగణంలో విద్యుద్దీపికలలో, వివిధ పుష్ప మాలికలతో, శోభాయమానంగా తీర్చి దిద్దిన రంగవల్లులతో, ఆకర్షణీయంగా అలంకరించిన ప్రత్యేక వేదికపై అసీనుల గావించారు. ధనుర్మాస ప్రత్యేకతలో సప్త హారతులు, షోడశోపచార పూజలు, వేద, శాస్త్ర పురాణ, సంగీత, నృత్య, వాద్యాది అవధారయాలతో ఆర్చనలు, భక్తుల గోత్ర నామాదులతో పూజలు నిర్వహించగా, భక్తజనులు భక్తి శ్రద్ధలతో కన్నులారా గాంచి తరించారు. అనంతరం జయ జయ ధ్వనాల మధ్య మంత్రి కొప్పుల ఈశ్వర్, వైకుంఠ (ఉత్తర) ద్వారానికి పూజ చేసి, నారికేళములను సమ ర్పించి, వైకుంఠ ద్వారం తెరవగా, ద్వారం ద్వారా ప్రవేశించిన భక్తులు పరమానంద భరితులై తనివి తీరా దర్శనం చేసుకున్నారు. దేవస్థానం ఈ ఓ శ్రీనివాస్ పర్య వేక్షణలో, దేవస్థాన పునరుద్ధరణ కమిటీ, అర్చకుల బృందం ఆధ్వర్యంలో, సిబ్బంది సహకారంతో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ్ శర్మ, క్షేత్ర పండితుల మార్గదర్శకత్వంలో ఘనంగా కార్య క్రమాలను నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి సతీ సమేతంగా కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ రవి, ఎమ్మెల్సీ



జీవన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్డీఓ మాధురి, జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, జెడ్పీటీసీ అరుణ, బాదినేని రాజేందర్, డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ తదితరులు ప్రత్యేక పూజాదులలో పాల్గొన్నారు. అలాగే నూతర సంవత్సర క్యాలండర్ ను మంత్రి, ఇతర ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు..

**బాదాం పాల వితరణ చేసిన ఎస్.ఎస్.సి. మిత్రులు:**

ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు దేవస్థానంలో 1998- 99 ఎస్.ఎస్.సి. మిత్రులు బాదాం పాల వితరణ కార్యక్రమం చేపట్టి వేలాది మందికి పాలను అందించారు. ముక్కోటి వేదిక వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, వైకుంఠ ద్వారం నుండి భక్తుల దర్శనాలను కొనసాగించారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు):** గ్రామ పంచాయతీ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ ల హక్కుల సాధన కోసం టీపీసీసీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఆదేశాల మేరకు సోమవారం ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా పిలుపులో భాగంగా జనగామ కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి జనగామ పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోంది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసిందని, గ్రామ పంచాయతీలకు ప్రతి నెల స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ నుంచి మౌలిక సదుపాయాల కల్పనకు, జీత భత్యాలకు, అత్యవసరాల గురించి విడుదల చేయాల్సిన 250 కోట్ల రూపాయలు 7 నెలలుగా నిలిపివేయడంతో గ్రామ పంచాయతీల పరిస్థితి అగమ్యగోచరంగా మారాయని నాయకులు ఆరోపించారు. అరెస్ట్ అయిన వారు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగజి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జనగామ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్, జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి మాజిద్, జనగామ నియోజకవర్గ




సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మహేశ్వరం శ్రీనివాస్, జయ మల్లేశ్, కర్రె రాములు, సుల్తాన్ గోవింద రెడ్డి, సౌద మహేష్, పులిగిల్ల శివ, బెజడి హరీష్ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి

**పోటెత్తిన భక్త జనం**

**ఇబ్రహీంపట్నం జనవరి 02 (ప్రజామంటలు)** ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామం లో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ దేవాలయము శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి మందిరం భక్తులతో కిటికిటలాడింది. తెల్లవారు నుంచే భక్తులు దేవాలయాలకు పోటెత్తారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించడం జరిగింది. భక్తజనులకు ఉదయం 5:00 గంటలకు స్వామివారి ఉత్తరద్వార దర్శనాలను ప్రారంభించారు. దేవాలయ కమిటీ సభ్యులు విశృతంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి భక్తులు స్వామి వారి దర్శనము చేసుకున్నారు. ఆలయం ప్రాంతమంతా భక్తజనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ జజల భీమేశ్వరి, గ్రామ సర్పంచ్ సోమ ప్రభాకర్, ఉప సర్పంచ్ నల్ల తిరుపతి, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బూరం సంజీవ్, దేవస్థాన కమిటీ అధ్యక్షులు ఒడ్డం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వేమల లింగారెడ్డి, ఆలయ అర్చకులు లక్ష్మణ చారి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**హుజురాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** పట్టణంలోని సాయిబాబా గుడి వెనుక ప్రాంతంలో జింగిలి రాజ్ కుమార్ (30) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కాలనీవాసుల పోలీసుల కథనం ప్రకారం.... జంగిలి రాజు అనే యువకుడు హుజురాబాద్ లోని సాయిబాబా గుడి వెనుక ప్రాంతంలోని ఓ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. గత కొంతకాలంగా అతడు వైన్ షాపుల్లో కూలీగా పని చేసేవాడు. కరోనా సమయంలో ఆ అతని తల్లి మృతి చెందింది. అప్పటినుండి ఒంటరిగానే ఉంటున్నాడు. కాగా సోమవారం రాజు ఉండే ఇంటి పరిసర ప్రాంతాల వారు అతని ఇంటి నుండి దుర్వాసన రావడం అతని ఇంటి తలుపులు గత కొంతకాలంగా తీయకపోవడంతో అనుమానం చెంది హుజురాబాద్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఆ ఇంటి



తలుపులు పగలగొట్టి చూడగా రాజు రక్తపు మడుగులో మంచంపై మృతి చెంది ఉన్నాడు. శరీరం నుండి ద్రవాలు వెలువడుతున్నాయి ముఖమంతా ఏర్పడకుండా తయారైంది. సెల్ఫోన్ సైతం స్విచ్ ఆఫ్ అయి ఉంది. పోలీసులు బంధువులకు సమాచారం అందించగా వారం రోజులుగా అతని సెల్ స్విచ్ ఆఫ్ చేసి ఉందని వారు తెలిపారు. రాజు ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేదా అన్న విషయం పూర్తిగా విచారణ చేసిన తర్వాతే తెలిసే అవకాశం ఉంది. లోపలి నుండి తలుపుకు తాళం వేసి ఉండడం వల్ల మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడా? పూర్తి విషయం తేలాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్కందగిరి ఆలయాన్ని సందర్శించిన సీ.ఎస్. సోమేశ్ కుమార్

**సికింద్రాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సోమేశ్ కుమార్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కుటుంబసమేతంగా పద్మారావునగర్ లోని శ్రీ స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి



ఆలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా వేదపండితులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి వార్లతో పాటు పలు ఉప ఆలయాలను ఆయన దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణి ఈసందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ ను శాలువాతో సత్కరించి, శ్రీస్వామివార్ల పరిమళ తీర్థ, ప్రసాదాలను అందచేశారు. ఆలయంలో ఇటీవల చేపట్టిన పునర్నిర్మాణ పనులను తిలకించిన సీఎస్ సోమేశ్ కుమార్ పనులు చాలా బాగా చేశారంటూ ఆలయ అధికారులు, మేనేజింగ్ ట్రస్టీని అభినందించారు.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా జగిత్యాల అర్బన్ మండలం అంబర్ పేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

## సీఎస్ సోమేశ్ కుమార్‌ను కలిసిన గాంధీ సూపరింటెండెంట్

**సీఎస్ కు న్యూ ఇయర్ విషెస్**

**సికింద్రాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ( సీఎస్ ) సోమేశ్ కుమార్ ను సోమవారం గాంధీ ఆసుపత్రి



సూపరింటెండెంట్ డా.రాజారావు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సీఎస్ కు పుష్పగుచ్ఛం అందచేసిన రాజారావు ఆయనకు న్యూ ఇయర్ విషెస్ చెప్పారు. ఆయన వెంట గాంధీ ఆసుపత్రి ఆర్.ఎం.వో-1 డా. జయకృష్ణ, తదితరులు ఉన్నారు.

## వేములకుర్తిలో ర్యాలీ

**దేవుళ్ళను కించపరిచిన 'నరేష్' దిష్టిబొమ్మ దగ్ధం**

**ఇబ్రహింపట్నం జనవరి 02 (ప్రజామంటలు):** ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో హిందువులు సోమవారం బైరి నరేష్ కఠినంగా శిక్షించాలని కోరుతూ ర్యాలి తీసి శివాజి విగ్రహం వద్ద దిష్టి బోమ్మ ను



దగ్ధం చేశారు. నరేష్ ను అరెస్టు చేయటం కాదనీ ఉరి తియ్యవనీ డిమాండ్ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కలియూగా దైవమైన అయ్యప్పస్వామి, విష్ణుమూర్తి హిందువులు కోలిచే దేవుడ్ల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇలాటి వారిని కఠినంగా శిక్షించాలని మళ్ళీ ఎవరు కూడా ఇలాటి తప్పుడు మాటలు మాట్లాకుండా ఉండేదుకు నరేష్ కూ విధించే శిక్షనే ఓ గుణపాఠం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సున్నం సత్యం, కోటగిరి ప్రభాకర్, మాలేపు శ్రీనివాస్, ఎడీపెల్ళీ గంగరెడ్డి, గుజ్జే గంగధర్, అంకతి రాజలింగం, పుప్పాల సాయికుమార్, లోక సురేష్, గుమ్మల గణపతి, పుప్పాల లక్ష్మణ్, రాపర్తి దేవేంధర్, పుప్పాల అశోక్, అప్పని అనిల్, కోట రామనుజం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ అప్లికేషన్ రద్దు చేయండని కలెక్టర్‌కు ఫిర్యాదు

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు):** జనగామ మండలం ఎరగొల్లపహాడ్ గ్రామంలో రెవెన్యూ సర్వే నెంబర్ 154/పి లో దివంగత పిట్టల రాములు 1995 లో కొనుగోలు చేసి రెవెన్యూ రికార్డులలో 2014 వరకు ఖరీదుదారుడిగా ఉన్నారని కుమారుడు పిట్టల సతీష్ కలక్టర్ కు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వాటిలో పేర్కొన్నారు. ఈ భూమిని అమ్మిన దివంగత ఇల్లెందు సిద్దయ్య కుమారులు ధరణిలో నాన్న పేరు (సోల్డ్ అవుట్) లో చూపెట్టడంతో అక్రమంగా వారు పాస్ బుక్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకున్నారని ఆరోపించారు. స్లాట్ బుకింగ్ అప్లికేషన్ నెంబర్ (2201162354) ను రద్దు చేయాలని కోరారు. రికార్డులలో తప్పుగా ఉన్న వాటిని ఆసరాగా చేసుకుని కొంత మంది రియల్టర్లు తమ భూమి మీద కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పిట్టల సతీష్ ఆరోపించారు.



## కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు

**జగిత్యాల జనవరి 02 (ప్రజామంటలు):** మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి, ఐఎఎస్ ని టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బోగ శశిధర్ మరియు





జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేసినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను ఈ సంవత్సరంలో కూడా అన్నిరంగాలలో ముందుంచేందుకు కృషి చేద్దామని, అలాగే ఉద్యోగుల సంక్షేమం కోసం టీఎన్జీవోల సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని కొనియాడారు. తదుపరి ఉధ్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు రవిచంద్ర, రవీందర్, భువనేశ్వర్, రాజేందర్, సుగుణాకర్, మధుకర్, శ్రీనివాస్, హరి ప్రసాద్, చంద్రిక, మమత, శైలజ పాల్గొన్నారు.

## కారు ట్రక్కు ఢీ నుజ్జునుజ్జయిన కారు

**ఎల్కతుర్తి జనవరి 02 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామంనందు నేషనల్ హైవే రోడ్డు పై ఎదురెదురుగా అతివేగం మీద వస్తున్న



కారు ట్రక్కు ఢీ కొనడంతో నుజ్జునుజ్జయిన కారు. రెండు వాహనాలలోని వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీనికి కారణం అతివేగమేనని చూసిన ప్రజలు అంటున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేయడం జరిగినది. స్వల్ప గాయాలతో ఇద్దరు వ్యక్తులను 108 వాహనంలో ఆసుపత్రికి తరలించడం జరిగినది.

## బెంగళూరులో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

### ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు

**భీమదేవరపల్లి జనవరి 02 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు



జనవరి 11న, బెంగుళూరులో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ హనుమకొండ జిల్లా ఇన్చార్జి మందరాజు మాదిగ, కో-ఆర్డినేటర్ బండారి సురేందర్ మాదిగ, కో. కో ఆర్డినేటర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ, భీమదేవరపల్లి మండలం సీనియర్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ, మాట్ల వెంకటస్వామి మాదిగ, మధుకర్ మాదిగ, సురేష్ మాదిగ, స్వామి మాదిగ, తాళ్లపెల్లి మధుకర్ మాదిగ, పార్నందుల సురేష్ మాదిగ, ఐలపాక స్వామి మాదిగ, పార్నందుల మహేందర్ మాదిగ పాల్గొన్నారు.

## ములుకనూరులో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**భీమదేవరపల్లి జనవరి 02 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలపై, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. సమస్యల పరిష్కారానికై పోరాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించారు. ఛలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమంలో సర్పంచులు వెళ్లకుండా పోలీసులు ఎక్కడికి అక్కడ అడ్డుకుంటూ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం పిరికిపంద చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నాల మురళి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి కిరణ్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ వలి, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఓల్లాల రమేష్, మాజీ ఎంపిటిసి గజ్జి వీరయ్య, యూత్ కాంగ్రెస్ నరగోని నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాయకుల వెంకటరెడ్డి, తాళ్లపల్లి సదానందం, మాట్ల మొగిలి, రేణిగుంట్ల యాకుబ్, గనెబోయిన కొమురయ్య, చిలుకూరి రామచంద్రం, బాబు, బొల్లంపల్లి సుమన్, గొల్లపల్లి



రవీందర్, మాదుగుల ప్రభాకర్, మాదుగుల గోపి, గుడికందుల శంకరయ్య, పోలు రాజు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవముగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

### వేంకటేశ్వర స్వామి పల్లకి సేవ, స్వామి వారికి ప్రత్యేక అలంకరణ

### ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామి

**ఇబ్రహీంపట్నం జనవరి 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోధూర్, తిమ్మాపుర్, యామాపూర్, వేములకుర్తి, ఇబ్రహింపట్నం, కోమటికొండపూర్, ఎర్దండీ, వర్షకోండ గ్రామాలలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవలయాలలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆలయ కమిటిల అధ్వర్యంలో స్వామి వారి ఆలయంను ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారు ఉత్తర ద్వారం నుండీ భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అలయాలోనీ ములవిరాఠ్ లకు పంచామృత అభిషేకాలు చేసి, ప్రత్యేక అలంకరణ చేశారు అనతరం. శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ, పద్మవతి అమ్మ వార్లను ప్రత్యేక పల్లకిలో అలయ ప్రదక్షిణలు చేయించారు. అనంతరం భక్తులకు దర్శనార్థం స్వామి వారిని ప్రత్యేక స్థానం లో ఉంచారు. అనతరం భక్తులు స్వామి వారికీ ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనతరం అర్చకులు నక్షత్ర హారతి ఇచ్చి ప్రత్యేక పుజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈసందర్భంగా గోదుర్ గ్రామంలో ఇబ్రహింపట్నం ఎంపీపీ జాజల భీమేశ్వరి, బిజెపి నియెజికవర్గ ఇంచార్జి జె.యన్. వెంకట్, ఇబ్రహింపట్నం మాజీ జడ్పీటీసీ జెయన్ సునీత, ఆయా గ్రామల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సహకారసంఘ చైర్మన్ లు, ఉపసర్పంచ్ లు, గ్రామ అభివృది





కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, అయ్యప్ప స్వామి దీక్షా పరులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ భావజాల వ్యాప్తికి బర్ధన్ విశేష కృషి

### మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్

**భీమదేవరపల్లి జనవరి 02 (ప్రజామంటలు):** సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబి బర్ధన్ 6 వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, సిపిఐ పార్టీకి బర్ధన్ జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి, పార్టీ భావజాల వ్యాప్తి కొరకు తీవ్రమైన కృషి చేశాడని కొనియాడారు. నాటి యూపీఏ ప్రభుత్వంలో ఉపాధి హామీ చట్టం కొరకు తీవ్రమైన కృషి చేసిన వ్యక్తులలో బర్ధన్ ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మంచాల రమాదేవి, సిపిఐ నాయకులు మంచాల తిరుపతి, ఆదర రమేష్, ఉమా, బాలరాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, దిలీప్, స్వప్న, మానస తదితరులు పాల్గొన్నారు.



### మాజీ ఎమ్మెల్యే

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జనగామ జనవరి 02 (ప్రజామంటలు):** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనగామలో ఆయన నివాసంలో కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేసిన సేవలను మరవలేమని, నియోజకవర్గ ప్రజలకు వ్యవసాయ సాగు కోసం రిజర్వాయర్ల ద్వారా నీటిని అందించడంలో ఆయన కృషి గొప్పదని, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలో అనేక మందికి ఉపాధి కల్పించడం జరిగింది అని అన్నారు. ఆయన స్పూర్తితో సామాన్య ప్రజలకు సేవా కార్యక్రమాల్లో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ ఛైర్మన్ జిల్లెల్ల సిద్దా రెడ్డి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్, అడ్వకేట్ ఆలేటి సిద్దిరాములు, లింగాల నర్సిరెడ్డి, బొట్ల నర్సింగరావు, గాలి క్రిష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన



కార్యదర్శి దాసరి క్రాంతి, గంధమల్ల కమలాకర్, శ్రీకాంత్, మేక క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో

## ఘనంగా వైకుంఠ ఏకాదశి

### ఉత్తర ద్వార దర్శనం ముక్తిదాయకం


### మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వార దర్శనాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం 4 గంటలకు నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఉత్సవ ప్రతిమ పలువురిని ఆకర్షించింది. హుస్నాబాద్ మరియు పరిసర ప్రాంతాలలోని భక్తులు అశేషంగా తరలివచ్చి లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేవించారు. అనంతరం అలివేలు మంగ భజన మండలి గ్రూపు వారు భజన కార్యక్రమాన్ని సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించి, విష్ణు సహస్ర నామాలను భక్తి శ్రద్ధలతో పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న వైస్ చైర్పర్సన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ రాజమల్లయ్య, దంపతులు మరియు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ మాథ్స్ మోడల్ పరీక్ష - 2023

### విజేతలకు క్యాష్ ప్రైజులు

**సికింద్రాబాద్ జనవరి 02 (ప్రజామంటలు):** టెన్త్ క్లాస్ విద్యార్థుల్లో గణితంపై మక్కువ పెంచేందుకు ఫిబ్రవరి 5న మ్యాథమెటిక్స్ మోడల్ ఎగ్జామ్-2023 ను నిర్వహిస్తున్నట్లు పద్మారావు నగర్ కు చెందిన శ్రీసాయి విజ్ఞాన్ భారతి వుమెన్ జూనియర్, డిగ్రీ కాలేజీల కరస్పాండెంట్ సాయిబాబా తెలిపారు. 3:00 గంటల పాటు కొనసాగే మాథ్స్ ఎగ్జామ్ కు సిటీలో ప్రస్తుతం టెన్త్ చదువుతున్న స్టూడెంట్స్ అర్హులని, ఎస్సెస్సీ తెలంగాణ స్టేట్ బోర్డు రూపొందించిన ప్యాటర్న్ ప్రకారమే పరీక్ష విధానం, సిలబస్ ఉంటుందన్నారు. విజేతలకు ఫస్ట్ ప్రైజ్ కింద రూ 4వేల నగదు, సెకండ్ రూ3 వేలు, థర్డ్ రూ 2వేల క్యాష్ బహుమతులను ఫిబ్రవరి 24న హరిహరకళా భవన్ లో నిర్వహించే తమ కాలేజీ వార్షికోత్సవంలో అందచేస్తామన్నారు. అలాగే ప్రతి స్కూల్ టాపర్ కు ఒక బహుమతి, పాల్గొనే వారికి సర్టిఫికెట్లు, మెమోంటోలు ఇస్తామన్నారు. ఆసక్తి గల స్టూడెంట్స్, స్కూల్ మేనేజ్ మెంట్ వారు తమను సంప్రదించాలని (040 42621395, 42620754) కోరారు.




## 2024 లో యంగ్ టైగర్ డబుల్ ట్రీట్!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ 2024 లో అభిమానులకు డబుల్ ట్రీట్ ప్లాన్ చేస్తున్నారా? 2022ని కావాలనే స్కిప్ కొట్టాడా? తారక్ ప్లానింగ్ ఎవ్వరూ ఊహించి విధంగా ఉందా? అంటే అవుననే లీకులందుతున్నాయి. స్వరం సిద్దమైనా టైగర్ 30వ చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకెళ్లలేదు. దర్శకుడు కొరాటల శివ రెడీగా ఉన్నాను ముందే చెప్పేసారు. కానీ తారక్ మాత్రం



ఎలాంటి టెన్షన్ తీసుకోకుండా రిలాక్స్ గా ఉన్నాడు. సోషల్ మీడియాలో కామెంట్లను లైట్ తీసుకున్నాడు. ట్రోలింగ్ ని చెవికి ఎక్కించుకోలేదు. 30వ సినిమా కథ విషయంలో కొంత జాప్యం జరిగినప్పటికీ రెండు నెలల క్రితమే తుది స్క్రిప్ట్ రెడీ అయింది. సినిమా లాంచింగ్ విషయంలో నిమ్మకు నిరెత్తనట్లే వ్యవహరించారు. తాజాగా కొత్త ఏడాది లో 2024లో తన చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించి కొన్నిగంటలు గడుస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో అభిమానులకు ఓ క్లారిటీ వచ్చేసింది. వచ్చే ఏడాది వరకూ ఈ సినిమా గురించి మాట్లాడాల్సిన పనిలేదు. ఏడాదంతా షూటింగ్ సహా నిర్మాణానంతర పనులు పూర్తి చేసి రిలాక్స్ గా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అయితే విశ్రాంతి కొందరికే. టైగర్ కి మాత్రం కాదని తాజా సమాచారం. తారక్ అభిమానులకు డబుల్ భొనంంజా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా మేకర్ ప్రశాంత్ నీల్ చిత్రాన్ని కూడా ఇదే ఏడాది చివర్లో లాంచ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారుట. ఎలా లేదన్నా సలార్ సినిమా షూటింగ్ ఏడాది మిడ్కి పూర్తవుతుంది. అటుపై ప్రశాంత్ నీల్ కాళీ అయిపోతాడు. ఈ నేపథ్యంలో తారక్ కొరటాల సినిమాతో పాటు సైమల్టేనియస్ గా ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ ని కూడా పట్టాలెక్కించాలని భావిస్తున్నారుట. దీనికి సంబంధించిన అప్ డేట్ అతి త్వరలోనే రానుందని ఫిలిం సర్కిల్స్ టాక్. ఏడాది మిడ్ లేదా..క్లైమాక్స్ షూట్ ప్రారభించినా....2024 ఏడాది చివరకల్లా ఆ చిత్రాన్ని కూడా ప్రేక్షకుల ముందుకు తీసుకురావొచ్చని ప్లాన్ చేస్తున్నారుట.

## మన సీతారామం అక్కడ మల్టీ స్టారర్..!

ఎట్టకేలకు హను రాఘవపూడి ట్యాలెంట్ కు తగ్గ సక్సెస్ ను దక్కించుకున్నాడు. దుల్కర్ సల్మాన్ హీరోగా మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా రూపొందిన సీతారామం సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో కమర్షియల్ గా బిగ్గెస్ట్ సక్సెస్‌ను దర్శకుడు హను రాఘవపూడి సొంతం చేసుకుని అందరిని ఆశ్చర్యపర్చాడు. ఒకానొక సమయంలో ఈయన దర్శకత్వంలో సినిమా అంటే హీరోలు వెనకాడారు.. కానీ ఇప్పుడు ఈయన దర్శకత్వంలో సినిమా చేయాలని ఆశ పడుతున్నారట. కానీ హను రాఘవపూడి మాత్రం ప్రస్తుతం హిందీలో ఒక మల్టీ స్టారర్ సినిమాను చేసేందుకు గ్రౌండ్ ను ప్రిపేర్ చేసుకుంటున్నట్లుగా ఆయన సన్నిహితుల నుండి సమాచారం అందుతోంది. ఒక సౌత్ దర్శకుడు.. అది కూడా హిందీలో మల్టీ స్టారర్ మూవీ అంటే కచ్చితంగా అక్కడి హీరోలు నమ్మడం అనుమానమే.. కానీ తన కథ మరియు ఇతర పాయింట్స్ తో హిందీ కి చెందిన ఇద్దరు హీరోలను ఒప్పించాడట. అతి త్వరలోనే సినిమా యొక్క పూర్తి వివరాలను వెల్లడించబోతున్నట్లుగా హను కాంపౌండ్ నుండి సమాచారం అందుతోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాకు సంబంధించి ప్రస్తుతానికి ఎలాంటి అప్డేట్ అయితే లేదు. కానీ విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆయన తదుపరి సినిమా అంతకు మించి ఉండబోతుందని.. తెలుగు వారి గురించి మరోసారి ఉత్తర భారతంలో మారు మ్రోగడం ఖాయం అన్నట్లుగా ఆ మల్టీ స్టారర్ ఉంటుందని హను సన్నిహితులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com